ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

గురువారం 04, జూలై 2024 16 పేజీలు




## రాష్ట్ర వ్యాప్తంగా 20కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యం

వనమహోత్సవం కార్యక్రమంలో మంత్రులు సురేఖ, పొంగులేటి

16వ పేజీలో...

## అకాడమీలపై నిఘా

ప్రశ్నార్థకంగా విద్యార్థుల భవితవ్యం

విద్యను వ్యాపారంగా మార్చుతున్న కోచింగ్ సెంటర్లు

మధ్యపేజీలో..



రియాన్షిక (ఫైల్)

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** అప్పటి వరకు ఆడుతూ పాడుతూ చిరునవ్వులు విరజల్లిన చిన్నారి ...! తల్లిదండ్రుల నిర్లక్ష్యం కడుపు శోకాన్ని మిగిల్చింది ...! చిన్నారి పాలిట కలం కత్తి అయ్యింది ...! కలం కారణంగా చిన్నారి మృత్యువాత పడిన సంఘటన భద్రాచలం పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో జరిగింది

# అయ్యో.. పసిపాప

## చిన్నారి పాలిట కత్తి అయిన కలం

పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీకు చెందిన ఐదేళ్ల వయస్సున్న రియాన్షిక అనే చిన్నారి యూకేజీ చదువుతోంది. కాగా మంగళవారం స్వగృహంలో మంచంపై కూర్చొని రాసుకుంటుండగా ఉండగా హఠాత్తుగా కింద పడడంతో చేతిలో ఉన్న పెన్ను తలలో కుచ్చుకుంది. చిన్నారి బోరున విలపించడంతో గమనించిన తల్లిదండ్రులు,కుటుంబసభ్యులు హుటాహుటిన స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరీక్షలు చేసి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తీసుకెళ్ళాలని సూచించారు. దీంతో ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి

2వ పేజీలో...








ప్రయివేట్ పాఠశాలల ఫీజుల

# మోత

- జలగల్లా పట్టి పీడిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు
- ఆందోళనలో తల్లిదండ్రులు
- ఫీజుల భారం వేయవద్దని ఆదేశాలు జారీ చేశాం: డీఈవో

2వ పేజీలో...




# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల మోత

**ఆందోళనలో తల్లిదండ్రులు**
**- స్కూల్‌లోనే నోట్‌బుక్స్, యూనిఫాం అన్నీ**
**- బయట కొనొద్దు... ఇక్కడే కొనాలని నిబంధనలు**
**- ఫీజులు కడితేనే కానీ బుక్స్ కొనొద్దని ఆంక్షలు**
**- జలగల్లా పట్టి పీడిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు**
**- ఏడాదికేడాది పెరుగుతున్న స్కూల్ ఫీజులు**
**- కట్టలేకపోతున్నామని లబోదిబో మంటున్న తల్లిదండ్రులు**
**- ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్న వైనం**
**- అధికారుల ఆదేశాలు బేఖాతరు...**
**- ఫీజుల భారం వేయవద్దని ఆదేశాలు జారీ చేశాం: డీఈవో**

**కొత్తగూడెం, జూలై 3 - ప్రభాతవార్త:**

"పేద వాడికి విద్య అందని ద్రాక్షలా మారింది... ఎందుకంటే నాణ్యమైన విద్య కావాలంటే అందుకు తగినట్లు ఖర్చు చేయక తప్పడం లేదు. తాము ఎలాగూ చదువుకోలేదు.. తమ పిల్లల్ని అయినా మంచిగా చదివించి మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఆలోచించే సాధారణ మధ్య తరగతి, నిరుపేద కుటుంబాల తల్లిదండ్రులకు చుక్కెదురవుతోంది... పాఠశాలలు ప్రారంభం కాకముందు మైక్‌లు, ఆటోలలో, కరపత్రాలు పంచుతూ "నో అడ్మీషన్ ఫీజ్.... పాఠశాల ఫీజుల్లో పది శాతం డిస్కౌంట్ కూడా ఇస్తాం... రండీ మా పాఠశాలలో చేర్పించండి... డే కేర్‌తో పాటు ప్లే స్కూల్, నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ, 1 నుంచి పదవ తరగతి వరకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాం... మీ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం మా పాఠశాలకు రండి" అంటూ చెప్పిన మాటే చెప్పుకుంటూ అందరి చెవుల్లో చిల్లులు పడేలా శబ్దాలతో అరిచి చెప్పి.. ఆ మాటలు విన్న తల్లిదండ్రులు తీరా పాఠశాలకు వెళ్తుంటే వారికి చుక్కలు కనిపిస్తున్నాయని చెప్తున్నారు... ఎందుకంటే అడ్మీషన్ ఫీజు లేదు కదా... మంచిదిలే అని ఒక సారి స్కూల్ గేట్ దాటి లోనికి వెళ్తే అంతే ఇక.. తెలియకుండానే వారి జేబులు ఖాళీ అయిపోతున్నాయి. ఎందుకంటే పాఠశాల ఆవరణలోనే బుక్స్, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, స్కూల్ యూనీఫాం, షూస్, టై, బెల్ట్, ఐడీ కార్డులు ఇలా అన్ని వస్తువులు వారే అమ్ముతున్నారు. ధరలు కూడా బయట వాటితో పోలిస్తే పది శాతం ఎక్కువగానే ఉన్నాయి. ఇంకా ఫీజుల విషయానికి వస్తే వారు చెప్పేది ఓ రెండు మూడు వేలు ఎక్కువగా పెంచి చెప్పి... సార్ మేము అంత ఇచ్చుకోలేము అన్ని చెప్పగానే ఓ రెండు మూడు వేలు తగ్గిస్తాం...ఏం బాధపడకండి.. అంటూ సముదాయిస్తున్నట్లు చెప్పి అసలు ఫీజును వసూలు చేసేస్తున్నారంటూ తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వామ్మో... మేం అడిగితే రెండు వేలు తగ్గించారు... ఇవి పుస్తకాలకైనా సరిపోతుందిలే అనుకొని తల్లిదండ్రులు ఆశగా అదే పాఠశాలలో చేర్పిస్తున్నారు... అప్పుడు అసలు కథ మొదలవుతుంది.. ఒకసారి అడ్మిషన్ తీసుకుంటే... తర్వాత వారు పాఠశాలలో నుంచి వెళ్లిపోతామని చెప్పినా డబ్బులు వాపస్ చేయమని ముందే బోర్డు కూడా పెట్టేస్తారు. యూనీఫాం కోసం మరో రూ.2 వేలు, పుస్తకాల కోసం సుమారు ఐదారువేలు, ఇక చిన్నచిన్న వస్తువుల కోసం మరో వెయ్యి రూపాయలు ఇలా అసలు కంటే కొసరుకే ఎక్కువ డబ్బులు అవుతున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

**- నడ్డివిరుస్తున్నారు...**

విద్యారంగం ఇప్పుడు అన్ని రంగాల్లో కన్నా మంచి వ్యాపార రంగంలా మారిందనే చెప్పక తప్పడం లేదు. ఎందుకంటే విద్యాసంస్థల యాజమాన్యాలు చాలా వరకు పేదలను జలగల్లా పట్టి పీడిస్తున్నారనే చెప్పక తప్పడం లేదు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ప్రైవేట్ విద్యాలయాల్లో ఫీజుల భారం మరింతగా పెరుగుతోంది. ఏడాదికేడాది ఫీజులు పెంచుతూనే ఉన్నారు. ఎందుకని అడిగితే టీచర్లకు జీతాలు, స్కూల్ మెయింటినెన్స్ ఇలా ఏదో ఒక సాకు చెప్తూనే ఉన్నారు. ఒకవేళ డబ్బులు లేవు సార్... మరో వారం పదిరోజుల్లో కడతామని చెప్పినా ఊరుకోవడం లేదు. పిల్లలను పాఠశాలల నుంచి ఇంటికి పంపించేస్తున్నారని, అసలు ఏం చేయాలో తెలియక తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఫీజుల మోతతో నడ్డి విస్తున్నారు. తాము కాయకష్టం చేసి అప్పోసొప్పో చేసి పిల్లల్ని బడికి పంపిస్తే తీరా వారు వెళ్లిన తర్వాత బుక్స్ లేవు, క్లాస్‌లు స్టార్ట్ అయ్యాయి, ఖచ్చితంగా మీరు బుక్స్ తీసుకోవాలని చెప్పి వారితో ఎలాగైనా సరే అన్ని రకాల పుస్తకాలు కొనిపిస్తారు. అసలు అవసరం ఉన్నా లేకపోయినా అన్ని పుస్తకాలు కొనక తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సరీ, ఎల్‌కేజీ పిల్లల పుస్తకాలు సుమారు రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు అవుతోందని, అక్షరం ముక్కరాని వాడు ఇన్ని వేల పుస్తకాల్లో ఏం రాస్తాడు... ఏం చదువుతాడని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఎవరైనా సరే ఆ బుక్స్ కొనకుండా బయట నుంచి తెచ్చుకుంటే మాత్రం వాటిని స్కూల్‌లోకి రానివ్వడం లేదని, మీరు ఇక్కడే కొనాలని చెప్తున్నారు.

**- ఫీజులు కడితేనే కానీ బుక్స్ కొనొద్దని ఆంక్షలు**

ఇప్పుడు ప్రైవేట్ పాఠశాలలో కొత్త రూల్‌ను ప్రవేశపెట్టారు. అదేమిటంటే తమ పాఠశాలలో చదివే విద్యార్థులు ముందు స్కూల్ ఫీజు మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ కడితేనే కానీ నోట్‌బుక్స్ కొనకూడదని చెప్పకనే చెప్తున్నారు. ఎందుకంటే పదో తరగతి విద్యార్థులకు నోట్ బుక్స్ కనీసం రూ.10 వేల వరకు అవుతుందని, పుస్తకాలు తీసుకుంటే ఫీజులు కట్టడానికి డబ్బులు చాలవని, ఈ నెల జీతంలో పుస్తకాలు, వచ్చేనెల జీతంలో ఫీజు కట్టుకోవచ్చని బడ్జెట్ వేసుకునే తల్లిదండ్రులకు చుక్కెదురవుతోంది. ఫీజులు కట్టి పుస్తకాలు కొనాలంటే ఇప్పుడున్న ధరలకు కూరగాయలు కొనాలంటేనే జంకుతున్న ప్రజలు మొత్తం ఒకేసారి మీద పడటంతో ఆందోళన చెందుతున్నారు. అసలు ఎక్కడా లేని విధంగా కొత్తగూడెం పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అన్ని ఈ రకంగానే తల్లదండ్రులను వేదిస్తున్నాయి. ముందు ఫీజు కట్టండి... ఆ తర్వాతనే మీరు మీ పిల్లలకు పుస్తకాలు కొనివ్వండి... అంటూ దయాదాక్షిణ్యాలు అనేవి చూపకుండానే ఖరాఖండిగా చెప్పేస్తున్నారు. ఇక చేసేదేమీ లేక తల్లిదండ్రులు ఏదోఒకటి తాకట్టు పెట్టి మరి తమ పిల్లల్ని బడిలో చేర్పించక తప్పడం లేదని మనోవేదన చెందుతున్నారు.

**- జలగల్లా పట్టి పీడిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు**

'మా పాఠశాలలో ఇంటర్నేషనల్ స్టాడర్డ్స్‌తో చదువు ఉంది... సీబీఎస్ఈ సిలబస్ చెప్తాం... ఉదయం, సాయంత్రం ట్యూషన్లు కూడా ఉంటాయి... ఇప్పటి నుంచే పదో తరగతి సిలబస్ మొదలు పెట్టేశాం, ఒలంపియాడ్, జీ మాట్, ఇంకా ఎన్నో పోటీ పరీక్షలకు మీ పిల్లల్ని పంపిస్తాం... గత సంవత్సరం ఫలితాల్లో మాకు ఇన్ని ర్యాంకులు వచ్చాయని చెప్పుకునే విద్యాసంస్థలు తల్లిదండ్రులను ఫీజుల కోసం జలగల్లా పట్టి పీడిస్తున్నారని చెప్పక తప్పడం లేదు. అసలు ఒలంపియాడ్, జీ మాట్, ఇంకా ఎన్నో పోటీ పరీక్షలను ఎందుకు వీళ్ల ప్రవేశపెట్టి వాటికి అధనంగా డబ్బులు ఎందుకు వసూలు చేయాలి, అసలే పిల్లల్ని బడికి పంపాలంటేనే ఎన్నో ఇబ్బందులు పడుతూ పంపిస్తుంటే వీళ్లెందుకు ఇలా చేస్తున్నారంటూ తల్లిదండ్రులు వాపోతున్నారు. ఒక్కో విద్యార్థి నుంచి వీటి కోసం వేలల్లోనే డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా లేకపోలేదు. అధికారులు ఆదేశాలు జారీ చేసినా కానీ వారి ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తున్నారు.

**- కొత్తగూడెంలో ప్రైవేట్ పాఠశాలల ఫీజుల మోత**

పూర్తి ఏజెన్సీ జిల్లా అయిన కొత్తగూడెంలో ప్రైవేట్ పాఠశాలల ఫీజుల మోత మోగుతోందనే చెప్పాలి. ఎందుకంటే ఒక పాఠశాలలో తీసుకునే ఫీజులకు, మరో పాఠశాలలో తీసుకునే ఫీజులకు చాలా వ్యత్యాసమే ఉందని చెప్పాలి. అదేమిటని అడిగితే మా పాఠశాలలో ఏసీ క్యాంపస్, డిజిటల్ తరగతులు, ప్లే స్కూల్ కూడా ఉంది.. అందుకే రేట్లు కూడా అలానే ఉన్నాయి అని చెప్తున్నారు. ప్లే గ్రౌండ్ కూడా సరిగాలేని పాఠశాలల, అసలు అనుమతులు తీసుకోకుండా కూడా నడిచే పాఠశాలల్లో కూడా వేలల్లోనే ఫీజులు వసూలు చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఫీజుల నియంత్రణ లేకపోవడంతో వారు మరీ రెచ్చిపోతున్నారు. ఆడిందే ఆట పాడిందే పాటలా ప్రస్తుతం ప్రైవేట్ యాజమాన్యాల తీరు కనపడుతోంది. ప్రైవేట్ పాఠశాలల్లోనే కూడా ఎయిడెడ్ స్కూల్స్, క్రిస్టియన్ మైనార్టీ స్కూళ్లలో కూడా ఫీజుల బాదుడు అలానే ఉందని చెప్తున్నారు. రికార్డుల్లో చూపించేది ఒకటి... వారు పర్సనల్‌గా వసూలు చేసేది మరొకటిలా ఉంది. అయితే ఎవరైతే తల్లిదండ్రులు వారిని ప్రశ్నిస్తారో వారి పిల్లలపై రివేంజ్ తీర్చుకుంటున్నారని, అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అవసరమైతే అలాంటి వారిని పాఠశాల నుంచి కూడా పంపిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**- ఇప్పటికే అన్ని పాఠశాలలకు ఆదేశాలు జారీ చేశాం : డీఈవో వెంకటేశ్వరచారీ, భద్రాద్రి కొత్తగూడెం**



జిల్లాలో ఉన్న అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడి వారికి సూచనలు జారీ చేశాం. ఫీజుల విషయంలో నియంత్రణ ఉండాలని చెప్పాం. అనవసరంగా ఫీజులు వసూలు చేస్తే ఊరుకునేది లేదు. పాఠశాలలో పుస్తకాలు, యూనీఫాం అమ్మకూడదు. అయినా కానీ అన్ని పాఠశాలల్లో అమ్ముతున్నారని మా దృష్టికి వచ్చింది. బయట ఉన్న ధరలకు, వారు అమ్మే ధరలకే వ్యత్యాసం ఉందని తెలిసింది. వీటిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం. ఫీజుల విషయంలో తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేయవద్దు.

## ఐటీడీఏ పీవోను కలిసిన టీజీటీడబ్ల్యూసీఆర్‌టీ జిల్లా నాయకులు

**లక్ష్మీదేవిపల్లి, జూలై 3 - ప్రభాతవార్త:**



తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ సీఆర్‌లు తమ సమస్యలపై నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఐటీడీఏ పీవో రాహుల్‌ను బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉపాధ్యాయ సంఘం తరపున పూలబొకే, శాలువతో సత్కరించారు. తమ సమస్యలపై విన్నవించారు. సీఆర్‌టీల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, పీఆర్‌సీ ఏరియల్స్ ఇవ్వాలని, ఎస్ఎస్‌సీ బోధించిన వారికి వేతనాలు ఇవ్వాలని, మిగిలిన సీఆర్‌లను విధుల్లో తీసుకోవాలని కోరారు. ఈ విషయాలపై పీవో సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.శ్రీను, రవికుమార్, శంకర్, జర్పుల సురేష్, మురళీ పాల్గొన్నారు.

## అయ్యో .. పాపం పసిపాప

**(మొదటి పేజీ తరువాయి..)**

తరలించడంతో ఆపరేషన్ చేసి తలకు కుచ్చుకున్న పెన్నును తొలగించి చికిత్స అందిస్తుండగా బుధవారం ఉదయం చిన్నారి రియాన్షిక మృతిచెందింది. చిన్నారి మృతితో సుభాష్‌నగర్ కాలనీలో విషాధ చాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. తల్లిదండ్రుల రోధనలు మిన్నంటాయి.

## నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**చంద్రుగొండ, జూలై 3 - ప్రభాతవార్త:**



అధికారులు సమన్వయంతో పనిచేసి అశ్వారావుపేటను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే జారె ఆదినారాయన అన్నారు. చంద్రుగొండ ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం మండల స్థాయి అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్షేత్రస్థాయి నుంచి ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఆయన పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ కార్యాలయాలకు పక్కా భవనాలు లేవని అన్నారు. అధికారులు ప్రతీ రోజు వచ్చి సంతకాలు చేసి విధులకు హాజరుకావాలని అన్నారు. అధికారులు విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపాలనే ఉద్దేశంతో తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, నేను కూడా సరిగా పనిచేయకపోతే ప్రజా క్షేత్రంలో విఫలమైనట్లేనని అన్నారు. పీహెచ్‌సీ వైద్యురాలు తనూజ తమ పీహెచ్‌సీకి రెండో వైద్యుడిని నియమించాలని, విద్యుత్ సమస్య పరిష్కరించాలని అన్నారు. తుంగారం ఆరోగ్య ఉప కేంద్రానికి రహదారి సరిగా లేనందువల్ల వర్షం వస్తే నీళ్లన్నీ ఆరోగ్య కేంద్రంలోకి వస్తున్నాయని అన్నారు. తన సమీక్షా సమావేశానికి ముందు చంద్రుగొండలోని మురుగుకాలువ నిర్మాణానికి 50 అడుగుల తీస్తే తమ ఇళ్లు పూర్తిగా పోతాయని బాధిత కుటుంబాలకు చెందిన వారు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. తమ ఇళ్లు పోకుండా కేవలం 22 అడుగులే తీసేలా చూడాలన్నారు. సంబంధిత శాఖాధికారులతో మాట్లాడి చెప్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి, తహసీల్దార్ సంధ్యారాణి, సంజీవరావు, రసూల్, సీడీపీవో నిర్మలాజ్యోతి, ఎంఈవో సత్యనారాయణ, పీహెచ్‌సీ వైద్యురాలు కనకం తనూజ పాల్గొన్నారు.

## సరస్వతి పుత్రుడు... మంగళగిరి షణ్ముఖసాయి

**- నాడు పాలేరు నవోదయలో సీటు**
**- నేడు జేఎన్‌వీ దక్షణ ఫౌండేషన్‌లో సీటు సాధించాడు**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 3 - ప్రభాతవార్త:**

చదువుకోవాలనే పట్టుదల... అన్నానాన్నలు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఆ యువకుడు దేశంలోని అత్యుత్తమ కళాశాలల్లో సీటు సాధించారు. అందరిచే శబాష్ అనిపించుకుంటున్న సరస్వతి పుత్రులు వివరాలిలా ఉన్నాయి.. పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం క్రాస్‌రోడ్‌కు చెందిన మంగళగిరి సింగరయ్య, మమత దంపతుల మొదటి సంతానం శ్వేతశ్రీ తొలుత నవోదయలో సీటు 2019లో సాధించింది. ఆమె స్ఫూర్తితో వారి మూడవ సంతానం షణ్ముఖ సాయి నవోదయలో 2019లో సీటు సాధించాడు.2024 పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ పర్సంటేజ్ మార్కులు సాధించాడు., ఈ క్రమంలోనే దేశ వ్యాపనతంగా అన్ని నదోవయ పాఠశాలల్లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల కోసం జేఎన్‌వీ దక్షిణ ఫౌండేషన్ సారధ్యంలో వంద సీట్లకు దక్షణ్ ఫౌండేషన్‌కు ఎంట్రెన్స్ టెస్టు నిర్వహించారు. గత కొద్ది రోజుల క్రితం ఫలితాలు వెలువడ్డాయి. కేరళ రాష్ట్రంలో సీటు సాధించాడు. షణ్ముఖసాయి మెరుగైన ర్యాంకు సాధించి కేరళ రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక దక్షణ్ కళాశాలలో సీటు సాధించాడు. ఈ కాలేజీలో ఇంటర్ విద్యతో పాటు జేఈఈ, నీట్‌కు కోచింగ్ ఇస్తారు. నాడు నవోదయ పాఠశాలలో సీటు సాధించడం, నేడు దక్షన్ కాలేజీలో సీటు సాధించిన సరస్వతి పుత్రుడిని పలువురు అభినందించారు.

## సమిష్టి కృషితో స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో విజయం సాధించాలి

-కార్యకర్తలెవ్వరూ అధైర్య పడవద్దు -విస్తృతస్థాయి సమావేశంలో రేగా



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని, అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమిపై కార్యకర్తలకు ఎవ్వరూ అధైర్య పడవద్దని, గెలుపు, ఓటములు సహజం అని, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం దుమ్ముగూడెం మండలం నడికుడి మహంకాళి అమ్మవారి దేవాలయం సమీపంలో ఉన్న వీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఆ పార్టీ నియోజకవర్గ నాయకుడు మానె రామకృష్ణ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పాల్గొని తొలుత సభా వేదిక వద్ద బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ .. అధిష్టానం ఆదేశాల మేరకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ ఐక్యంగా పనిచేసి పార్టీ అభ్యర్ధులను గెలిపించుకోవాలని భద్రాచలం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సత్తాను చాటాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో రైతులకు, ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, కాంగ్రెస్ పార్టీ కల్లిబొల్లి మాటలు చెప్పి అనేక హామీలను గుప్పించి అధికారం చేజెక్కించుకున్న తరువాత వాటిని గాలికి వదిలేసిన తీరును గ్రామాల్లో ప్రజలకు వివరించాలన్నారు. తాను ప్రభుత్వ విఫ్‌గా ఉన్న సమయంలో భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి నిధులను రాబట్టి ఎన్నో సీసీ రోడ్లు నిర్మించానని, భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసినట్లు ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, వంద రోజుల్లో అమలు చేస్తామని, వాటిని గాలికి వదిలేసిందని, ఆరు గ్యారెంటీలు, 420 హామీలుగా మిగిలి పోయిన సంఘటనలు ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ శ్రేణులు ఎవ్వరూ అధైర్యపడకుండా సమిష్టిగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండకట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విస్తృతస్థాయి సమావేశానికి భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాదర్, గూడవర్తి నర్సింహమూర్తి, దొడ్డి తాతరావు, అన్నె సత్యనారాయణమూర్తి, గంపా రాంబాబు, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కణితి రాముడు, తుమ్మల ధనేశ్వరరావు, ఎంపీపీ రేసులక్ష్మి, ప్రమోద్‌కుమార్, కొత్తూరు సీతారామారావు, తునికి కామేశ్వరరావు, దామెర్ల శ్రీనివాసరావు, సోడె జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూంలను లబ్ధిదారులకు అందజేయండి



*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

డబుల్‌బెడ్‌రూంలను లబ్ధిదారులకు అందజేయాలని బుధవారం బీజేపీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీవో దామోదర్‌రావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ .. ఏఎంసీ కాలనీలోని టింబర్ డిపో వద్ద, ఐటిడిఏ వెనకాల, మనుబోతుల చెరువు వద్ద నిర్మించి డబుల్‌బెడ్‌రూంలను అర్హులకు కేటాయించకపోవడం వలన అసాంఘిక కార్యకలాపాలకు స్థావరాలకు మారుతున్నాయని, కావున అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి డబుల్‌బెడ్‌రూంలను అర్హులైన లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సూరత్ సుదర్శన్, యువ మోర్చా మండల అధ్యక్షుడు అన్నం సాయిలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## పద్మశాలిల అంతా అప్రమత్తంగా ఉండి సంఘ అభివృద్ధికి తోడ్పడుదాం

*కార్పొరేషన్, జులై 3, ప్రభాతవార్త:*



నేడు జల్లా లక్ష్మినారాయణ అభ్యుదయ పద్మశాలి సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి ఆహ్వానాన్ని గౌరవించి వారితో కలిసి నడవాలని నిర్ణయించుకుని అభ్యుదయ పద్మశాలి సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా రాజీనామా చేసి ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘంతో కలిసి పనిచేస్తానని తెలియజేశారు. ఈ సమావేశంలో కమర్తపు మురళి, జల్లా లక్ష్మినారాయణ రాష్ట్రంలో సముచిత స్థానం ఇచ్చి గౌరవించుకుంటాం అని తెలియజేశారు. ఇట్టి సమావేశంలో ఖమ్మం జిల్లా గౌరవాధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్‌బాబు, ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంటన తాటి శ్రీనివాస్, ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘంఉద్యోగ విభాగం అధ్యక్షులు రచ్చ శ్రీనివాస్, ఖమ్మం నియోజకవర్గం పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు పెండం జనార్దన్, బండారు శ్రీనివాస్, ఖమ్మం జిల్లా పద్మశాలి విశ్రాంత సంఘం అధ్యక్ష కార్యదర్శులు దుస్సా సత్యనారాయణ, పిల్లలమర్రి కొండల్‌రావు, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు పులిపాటి సంపత్‌కుమార్ తదితరులు జల్లా లక్ష్మినారాయణని స్వాగతించారు.

## వాడి పారవేసే ప్లాస్టిక్‌ను నివారించండి పర్యావరణాన్ని రక్షించండి



*ఖమ్మం కల్చరల్, జులై 3, ప్రభాతవార్త:*

ప్లాస్టిక్ వాడకంతో ప్రమాదం ఉందని కనుక అందరం కలిసి ప్లాస్టిక్ సంచుల వాడకని నిషేదించడం అని ప్లాస్టిక్ బ్యాగ్స్ రహిత దినోత్సవం సందర్భంగా సామాజిక వేత్త పర్యావరణ మిత్ర జాతీయ ఆవార్డు గ్రహీత డా.కడవెండి వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ఒకప్పుడు ప్లాస్టిక్ వరం ఇప్పుడు మాత్రం జీవరాశికి శాపం ప్లాస్టిక్ వాడకం ఇబ్బడిమ్బుడిగా పెరిగిపోయింది. దాని వల్ల ప్లాస్టిక్ చెత్త పెరిగిపోయింది. చివరకు అది మానవాళికి ముప్పు కలిగించే వాతావరణం కాలుష్యం కలిగిస్తుంది. ఒక లెక్క ప్రకారం ఒక బ్యాగ్‌ను మనం 25 నిమిషాలకంటే ఎక్కువ సేపు వాడం వాడిన తర్వాత పడేస్తాం అది చెత్తలోకి చేరుతుంది. కుళ్లిపోయి మట్టిలో కలిసి పోయేందుకు 100 నుంచి 500 సంవత్సరాలు పడుతుందని అన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం కనీసం మనమైన మన వంతు సహకారం అందించి సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిరోదిద్దామన్నారు.

## మారుమూల గ్రామాలలో వైద్యశిబిరం

*చర్ల, ప్రభాతవార్త :*

చర్ల మండలం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బట్టిగూడెం బత్తినపల్లి గ్రామాలలో వైద్యాధికారిని డా.దివ్యనయన ఆధ్వర్యంలో వైద్యశిభిరం నిర్వహించారు. బట్టిగూడెంలో ముగ్గురు జ్వరపీడితులకు మలేరియాకు సంబంధించిన ఆర్‌డీటీలు చేశారు. వారందరికి వైరల్ జ్వరంగా గుర్తించి మందులు పంపిణీ చేశారు. 88 మందికి సాధారణ వ్యాధులకు చికిత్స చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ లేకుండా చూడాలని సూచించారు. ఈ శిభిరంలో గర్భిణీ స్త్రీలను పరీక్షలు చేసి వారిని నెల నెల ఆరోగ్య కేంద్రంకు రావాలన్నారు. చిన్న పిల్లకు వారికి వయస్సుకు తగ్గట్లుగా టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎంవో సత్యనారాయణ, హెచ్‌ఈవో బాబురావు, ఎంఎల్‌హెచ్‌పీలు సంధ్య, పార్వతి, దీప్తి, మౌనిక, హెల్త్ అసిసెనంట్‌లు వరప్రసాద్, సుబ్బారావు, వేణు, ఆశా కార్యకర్త, జోగయ్యత దితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ట్రిపుల్‌ఐటి సీటు సాధించిన మండల విద్యార్థి

*దమ్మపేట, జూలై 3 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని నాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఏడాది 10వ తరగతి చదువుకున్న విద్యార్థికి ట్రిపుల్‌ఐటి సీటు లభించింది. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న డేరంగుల శుభాష్ కుమార్ వ్యవసాయ కూలి రాంబాబు కుమారుడు కాగా టెన్త్ ఫలితాల్లో 9.8జిపిఎ సాధించాడు. కాగా బుధవారం ప్రకటించిన ట్రిపుల్‌ఐటి ఫలితాల్లో బాసర నందు సీటు వచ్చింది. స్థానిక విద్యార్థికి బాసరలో సీటు రావడం పట్ల గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు శుభాష్ కుమార్‌ను అభినందించారు.

## నూతన కమీషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాటేటి



*కార్పొరేషన్, జులై 3, ప్రభాతవార్త:*

ఖమ్మం మున్సిపాలిటి నూతన కమీషనర్‌గా బాధ్యతలను స్వీకరించిన అగస్త్య అభిషేక్‌ను బిఆర్ఎస్ యువజన నగర ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు సరిపుడి గోపి, కళ్యాణ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు కుర్చీలు వితరణ



*కార్పొరేషన్, జులై 3, ప్రభాతవార్త:*

ఖమ్మంనగరంలో బుధవారం 46వ డివిజన్ జూబ్లిపురలో బాలింతలు గర్భిణి స్త్రీల సౌకర్యం కోసం తన డివిజన్ పరిధిలోని ఏడు అంగన్‌వాడీ కేంద్రాలకు కార్పొరేటర్ కన్నం వైష్ణవి జన్మదిన సందర్భంగా స్వంత ఖర్చులతో 35కుర్చీలను వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని అక్కడ వారికి సరైన పోషక పదార్ధాలు అందిస్తారని, క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తారని వారి సేవలను కొనియాడారు. వారి సూచన మేరకు గర్భిణీలకు బాలింతల సౌకర్యం కోసం కుర్చీలు అందించామని రానున్న కాలంలో మరింత సేవ చేస్తామని వారు తెలిపారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సిడిపివో కవిత మాట్లాడుతూ కార్పొరేటర్ వైష్ణవి డివిజన్ ప్రజల కోసం అంగన్‌వాడి కేంద్రాలకు కుర్చీలు వితరణ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కవిత, సూపర్‌వైజర్ సత్యశీల, అంగన్‌వాడీకార్యకర్తలు నాగలక్ష్మి, రమాదేవి, శ్రీలత, శోభ, రేణుక, సంధ్య డివిజన్ మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

## పాస్‌బుక్ పోయినది

గత నెల 20వ తారీఖు మధిర మండలం సిరిపురం గ్రామానికి చెందిన గొల్లమండల పేరమ్మ కు చెందిన పొలం పాస్‌బుక్ సిరిపురం నుంచి మధిర వస్తున్న ఆర్టీసీ బస్సులో పోయినది 144 సర్వే నెంబర్‌కి సంబంధించిన పాస్‌బుక్ నెం టి26100050052 పోయినది కావున ఎవరికైనా దొరికిన ఈ నెంబర్‌కి ఫోన్ చేయగలరని మనవి

సెల్ : 7207768265




# ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-కల్లిబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి ..**

**-భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ఎన్నికల ముందు ప్రజలకు ఎన్నో హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను కాంగ్రెస్ పార్టీ గాలికి వదిలేసిందని కల్లిబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజాసమస్యలపై పట్టింపులేకుండా పైరవీలకే కాంగ్రెస్ ప్రభుత్వ కాలం సరిపోతుందని బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం దుమ్ముగూడెం మండలం నడికుడి కాలికా అమ్మవారి దేవాలయం వద్ద బీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. బీఆర్ఎస్ పార్టీ ప్రజల గుండెల్లో ఉందని, అధికారం కోసం కాకుండా తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరేలా 14 సంవత్సరాలు పోరాటాలు నిర్వహించి ఉద్యమాన్ని నడిపిన చరిత్ర కేసిఆర్‌దేనని ప్రజలు కోరుకుంటేనే కేసిఆర్ ముఖ్యమంత్రిగా పది సంవత్సరాలు పనిచేశారని, కేసిఆర్ రథసారథిగా ఉంటేనే తెలంగాణ అన్ని రంగాల్లో బాగుపడుతుందని భావించి ప్రజలు ఆనాడు పట్టం కట్టారని, ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కేసిఆర్ ప్రభుత్వం దేశంలోనే రోల్‌మోడల్‌గా



నిలిచి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిందని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ మాటలు ప్రజలు నమ్మి అధికారం అప్పజెపితే ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని, ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీతో మోసపోయామనే భావనకు వచ్చారని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకు పునఃవైభవం తీసుకువచ్చేందుకు అధిష్టానం ఆదేశాలతో విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నామని, త్వరలో మండల స్థాయి సమావేశాలు నిర్వహించి దశల వారీగా గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో హామీలను నెరవేరుస్తామని, ప్రజలకు మాట ఇచ్చిందని కానీ ఇంత వరకు హామీలు అమలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని, రాష్ట్రంలో కరెంట్, మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నాయని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రినియోజకవర్గంలోనే రైతులు అనేక ఇబ్బందులు పడుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికి ఢిల్లీలో పైరవీలు చేసుకోవడమే తప్ప జిల్లాకు ఒరగపెట్టింది ఏమీ లేదని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం జిల్లాలోని వైరా, మధిర, ఆలేరు, తదితర ప్రాంతాలకు నీళ్ళు తీసుకుని వెళ్ళే ప్రయత్నాలే చేస్తున్నారే తప్ప ఈ ప్రాంత ప్రజలకు, రైతులకు, సాగునీరు, త్రాగునీరు అందించే ఉద్దేశ్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఆయన దుయ్యబట్టారు. సీతారామ ప్రాజెక్టు డిజైన్‌లో ఈ ప్రాంత రైతుల కోసం సీతారామ ప్రాజెక్టులో లేకపోయినా ఆనాటి ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకుని వెళ్ళి ఈ ప్రాంత రైతుల కోసం డిజైన్‌లో మార్పులు చేసి విధులను కేటాయించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదేనని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇరువురు ముఖ్యమంత్రుల సమావేశంలో విభజన సమయంలో హామీలు నెరవేర్చే దిశగా చర్చలు జరగాలని ముఖ్యంగా ఏడు మండలాలను తిరిగి తెలంగాణలో కలిపేలా ఇరువురు ముఖ్యమంత్రులు ఒప్పందాలు చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ప్రజల పక్షాన ఉండి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పోరాటాలు ఉధృతం చేస్తామని, ఓటమికి కుంగిపోమని, గెలుపు, ఓటములు సహజమని బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, ఎంపీపీ రేసులక్ష్మి, దుమ్ముగూడెం మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, భద్రాచలం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి -టీపీటీఎఫ్

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



గిరిజన సంక్షేమ శాఖ విద్యారంగ, ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత నెల 21 వతేదీన పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. గత నెల 24వ తేదీన ఐటిడిఏల ముందు ధర్నాలునిర్వహించడం జరిగిందని, సమస్యలుపరిష్కరించకపోవడంతో విధి లేని నిర్వహించడం జరిగిందని, సమస్యలు పరిష్కరించబడకపోవడంతో విధి లేని పరిస్థితులలో ఈ నెల 6వ తేదీన హైద్రాబాద్‌లో గిరిజన సంక్షేమ కమీషనర్ కార్యాలయం ముందు ధర్నాకు పిలుపునిచ్చారని జరిగిందని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా, రాష్ట్ర నాయకులు బుటారి రాజు, మునిగడప రామాచారి, బట్టా ప్రసాద్‌రావులు తెలిపారు. టీపీటీఎఫ్ కార్యాలయంలో జరిగిన అత్యవసర డివిజన్ సమావేశంలో వారు మాట్లాడుతూ .. సవరించబడిన సర్వీస్ రూల్స్ విడుదల చేయబడిన, బదిలీలు, పదోన్నతులు, షెడ్యూల్‌ను విడుదల చేయకపోవడం అధికారుల నిర్లక్ష్య, ఉదాసీన వైఖరికి నిదర్శనమని వారన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల పక్షాన నిలబడి టీపీటీఎఫ్ నిరంతరం పోరాడుతూనే ఉందని వారన్నారు. కాబట్టి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో బీ.రవి, వీ.ముత్తయ్య, కే.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విశాఖపట్నం వాస్తవ్యులు రాధాకృష్ణమూర్తి, సుశీల దంపతులు రూ. 2లక్షల విరాళాన్ని సమర్పించారు. బుధవారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేసి, దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

విద్యారంగ సమస్యల పరిష్కారానికై జరిగే జూలై 4వ తేదీన దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.భూపేందర్, పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి శివప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. నీట్, నెట్ ఫలితాలపై అవకతవకలు జరిగాయని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ను తక్షణమే రద్దు చేయాలని, సుప్రీంకోర్టు జడ్జీతో న్యాయ విచారణ జరిపించాలని, నీట్ పరీక్ష తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర, పవన్, జగదీష్, రమేష్, నరసింహారావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్‌ల జాప్యం తగదు

**-ప్రజా సమస్యలపై పోరాటం తప్పదు**

**-సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్‌ల విషయంలో తీవ్ర జాప్యం చేస్తుందని, ప్రజా సమస్యలు పరిష్కరించకుండా పోరాటం తప్పదని సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు హెచ్చరించారు. దుమ్ముగూడెం మండల సీపీయం కమిటీ సమావేశం యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన ములకపాడులోని ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మచ్చా వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కొత్తపెన్షన్‌లు, కొత్త రేషణ్‌కార్డులు ఉచిత కరెంటు, గ్యాస్ రాయితీ అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి 7 నెలలు కావస్తున్నా ఇంతవరకు అమలు చేయలేదని ఆయన దుయ్యబట్టారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేస్తామని మంత్రులు హంగులు ఆర్భాటాలు చేస్తున్నారని, ఆ ప్రాజెక్టు వలన భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు గాని, దుమ్ముగూడెం మండలానికి గాని దుమ్మే మిగులుతుందని ఆయన ఎద్దేవా చేశారు. దుమ్ముగూడెం మండలంలోని గోదావరి నదిపై ప్రగళ్ళపల్లి లిఫ్ట్‌కు నిధులు కేటాయించి లిఫ్ట్ పనులు అభివృద్ధి చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా గ్రామాల్లో జ్వరాలు తీవ్రత పెరుగుతున్నాయని, గ్రామాల్లో వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలన్నారు. పోడు పట్టాలకు పంట రుణాలు, డ్వాక్రా మహిళలకు, అప్పులు, రుణమాఫీలను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కారం పుల్లయ్య, మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, యలమంచి శ్రీనుబాబు, మర్మం సమ్మక్క, ఎండీ భేగ్, సోయం వీరాజు, కోరం వీరభద్రం, సరియం ప్రసాద్, కల్లూరి వీరభద్రం, తదితర నాయకులు పాల్గొన్నారు.




## రామయ్య సేవలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ అగ్రనాయకులు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస 1104 యూనియన్ అగ్రనా యకులు దర్శించు కున్నారు. శ్రీస్వామి వారి దర్శనం అనంతరం అధ్యక్ష, కార్యదర్శులు వేమునూరి వెంకటేశ్వర్లు, సాయిబాబులు మాట్లాడుతూ .. విద్యుత్ సంస్థలు సుభిక్షంగా ఉండాలని, ఉద్యోగులకు ఆయురారోగ్యాలు అందించాలని, ఈ రాష్ట్రానికి సరిపడా విద్యుత్ ఉత్పత్తి, వినియోగం సరఫరాలను ఎటువంటి ఆటంకాలు లేకుండా సమర్థవంతంగా విద్యుత్ ఉద్యోగులు తమ విధులు సంపూర్ణంగా నెరవేరుస్తూ నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులను, వ్యవసాయదారులను, పారిశ్రామిక వేత్తలకు అందించే శక్తి సామర్థ్యాలను విద్యుత్ ఉద్యోగులకు అందించాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. స్వామి వారి సేవలో యూనియన్ గౌరవ సలహాదారులు ఆర్.జనార్ధన్‌రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి కే.సత్యనారాయణ, టీజీఎస్పీడీసీఎల్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న, వివిధ జిల్లాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## వాగే దంపతులు బీఆర్ఎస్‌లో చేరిక

**-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన రేగా**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకుడు వాగే వెంకటేశ్వరరావు దంపతులు బుధవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం దుమ్ముగూడెం మండలం నడికుడి క్రాస్‌రోడ్డు వద్ద బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వాగె వెంకటేశ్వరరావు దంపతులకు రేగా కాంతారావు బీఆర్ఎస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దుమ్ముగూడెం మండలంలోని బీఆర్ఎస్ పార్టీ పునఃవైభవానికి తాము కృషి చేస్తామని ఈ సందర్భంగా వాగె వెంకటేశ్వరరావు దంపతులు తెలిపారు. సీనియర్ నాయకుడు వాగే వెంకటేశ్వరరావు సతీమణి గతంలో పర్ణశాలకు సర్పంచ్‌గా పనిచేసిన అనుభవం ఉంది. వీరిద్దరి చేరికతో పార్టీ మండలంలో బలోపేతం అవుతుందని పలువురు నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# భోజట్ల ప్రభాకర్ కుటుంబాన్ని ఆదుకోవాలి...

## -దోషులను కఠినంగా శిక్షించాలి...-రూ. 25లక్షలు ఎక్స్‌గ్రేసియా ప్రకటించాలి...

### -కుటుంబంలో ఒకిరిక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి...-పట్టాదార్ పాస్ పుస్తకం ఆధారంగా అతని భూమి అతనికి ఇవ్వాలి....

*చింతకాని, జూలై 3, ప్రభాతవార్త :*
చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో కొద్దిరోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న రైతు బోజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మృతుడు భోజట్ల ప్రభాకర్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావుతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా లింగాల మాట్లాడుతూ.... ప్రభాకర్





కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 25లోలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. చనిపోవటానికి కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ప్రభాకర్ కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. 40సంవత్సరాలుగా పట్టాదార్ పాస్ పుస్తకం ఉండి వారసత్వంగా సాగు చేసుకుంటున్నా 276,277 సర్వే నెంబర్‌లలో అతనికి ఉన్నటువంటి ఏడున్నర ఎకరాల భూమిని అతని కుటుంబ సభ్యులకు అప్పగించాలన్నారు. ప్రభాకర్‌ను రావాలని హతమార్చాలని ఈ పని చేశారన్నారు. అలాంటి దుండుగులపై పోలీస్ శాఖ చట్టపరమైన చర్యలు తీసుకోని వారిని శిక్షించాలన్నారు. ప్రభాకర్ భూమిని కొందరు దుండగులు జేసీబీ, ప్రొక్లైన్లతో ధ్వంసం చేసి పొలం మధ్యలో కాల్వ తీయగా రైతు చట్టపరమైన న్యాయం కోరగా ఎటువంటి న్యాయం జరగకపోవడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోన్నాడు. వారి కుటుంబానికి న్యాయం జరగాలని పైన తెలిపిన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం నేరుగా వారి పొలం దగ్గరికి వెళ్ళి జరిగిన పరిస్థితిని పరిశీలించారు. తర్వాత వారి ఇంటికి వెళ్ళి వారి తల్లిదండ్రులను పిల్లలను ఓదార్చారు. పరామర్శించి వారిలో చింతకాని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, నాయకులు బొడ్డు వెంకట



రామారావు, వైస్ ఎంపీపీ గురుజాల హన్మంతరావు, పొనుగోటి రత్నాకర్, వేముల నర్సయ్య, పిన్నెల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి...

## అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం డిమాండ్

*చింతకాని, జూలై 3, ప్రభాతవార్త :*
ఇటీవల కాలంలో ప్రొద్దుటూరు గ్రామంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న రతు బోజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అకిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా సహాయ కార్యదిర్వ కోలేటి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలో ప్రొద్దుటూరు గ్రామంలో మృతుడు ప్రబాకర్ కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడుతూ... మృతుడు పొలంలో అక్రమంగా తవ్వకాలు జరిపించేందుకు ప్రయత్నించిన దుండగుల్ని మృతుడు చావుకి కారకులుగా ప్రోత్సహించిన వారిని నిర్లక్ష్యం వహించిన అధికారులును కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధానం ఆయన పాయిజన్ తీసుకుని చనిపోవటానికి



ప్రేరేపించిన వారిపై నిష్పక్షపాతంగా దర్యాప్తు కొనసాగించి దోషులని కఠినంగా శిక్షించాలని ఇరిగేషన్ అధికారులు రేవిన్యూ అధికారులు పోలీసు యంత్రాంగం స్పందించకపోవడంతో మనోవేదనకు గురైన ప్రభాకర్ పురుగుల మందు త్రాగడానికి కారణమన్నారు. కారకులకు శిక్ష పడేలా చేయాలని పోలీస్ అధికారులను కోరారు. మృతి చెందిన ప్రబాకర్ కుటుంబానికి ప్రభుత్వం తరుపున రూ. 25లోలు నష్టపరిహారం చెల్లించి ప్రబాకర్ కుటుంబానికి పిల్లలు చదువులకు పూర్తి బాధ్యత తీసుకోవాలని వారికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్, మరీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు, సీపీఐ ఎంఎల్ డివిజన్ కార్యదర్శి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌లో సీటు సాధించిన విద్యార్థికి సన్మానం



*ఎర్రుపాలెం, జూలై 3, ప్రభాతవార్త :*
నిట్‌లో సీటు సాదించిన ఎర్రుపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థి, రేమిడిచర్ల నివాసి గరికపాటి సుమంత్ అతని తండ్రి సురేష్‌ను ఎంఈవో వై ప్రభాకర్, ఉపాద్యాయులు స్ధానిక పాఠశాలలో బుధవారం ఘనంగా సన్మానించారు. సుమంత్‌కు పాఠశాల పూర్తి విద్యాఇర్ధ దండెం సత్యనారాయణరెడ్డి రూ. 5వేలు వితరణ చేశారు. సుమంత్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ హెచ్‌ఎం పెరుమాళ్ళ శ్రీనివాస్, టి వెంకటేశ్వర్లు, ఎం సూర్యనారాయణ, ఐ పుల్లయ్యలు తదితరులు పాల్గొన్నారు.

## లకారం ట్యాంక్‌బండ్‌ను సందర్శించిన మున్సిపల్ కమీషనర్

*కార్పొరేషన్, జులై 1, ప్రభాతవార్త:*
నగరంలో మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్య లకారం ట్యాంక్‌బండ్‌ను, గోల్లపాడు ఛానల్ వెజ్ నాన్‌వెజ్ మార్కెట్‌ని బుధవారం సందర్శించడం జరిగింది. వీటిని ఏ టైంకు ఓపెన్ చేస్తారు ఏ టైంకి క్లోజ్ చేస్తారనేది అధికారుల్నిఅడిగి తెలుసు



కున్నారు. లకారం ట్యాంక్‌బండ్, గోల్లపాడు ఛానల్‌పై ఉన్నటు వంటి పార్కులు అన్నింటిని సందర్శించి వాటి గురించి వివరాలు అడిగి తెలుసుకొని వసతులు అన్ని సరిగ్గా ఉన్నాయా లేవా పార్కుల్ని సందర్శకుల కోసం ఏ సమయాల్లో అనుమతిస్తున్నారు అధికారులను అడిగి తెలుసు కొన్నారు. వీటిల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా ఒక వేళ ఉన్న ఎడల ఆ సమస్యలను తన దృష్టికి తీసుకురావాల్సిందిగా అధికారులకు చెప్పారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## పరిసరాల పరిశుభ్రత మనందరి లక్ష్యం సొసైటీ చైర్మన్ వెంకటకృష్ణ



*మధిరరూరల్, జూలై 3, ప్రభాతవార్త:*
పరిసరాల పరిశుభ్రత మనందరి లక్ష్యమని దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ, విజయశాంతి పేర్కొన్నారు. గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వర్షం వస్తే నీరు నిల్వ ఉండి బుదరగా ఉంటుందని వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్ ఆయన దృష్టికి తీసుకురాగా తన సొంత ఖర్చులతో ఉచితంగా ఒక లారీ కంకర తోలించి పీహెచ్‌సీ ప్రాంగణంలో బురదమయం కాకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా ఏర్పాటు చేశారు. వెంటనే స్పందించిన వెంకటకృష్ణకు వైద్య సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు అయితం ప్రసాదరావు, నన్నెబోయిన గంగరాజు, వైద్య సిబ్బంది గోవిందు, లంకా కొండయ్య, బి.కౌసల్య, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలతో భవిష్యత్ నాశనం



*మధిరరూరల్, జూలై 3, ప్రభాతవార్త:*
గంజాయి మత్తు పదార్థాలతో భవిష్యత్ నాశనం చేసుకోవద్దని మధిర కోర్టు ప్రధాన న్యాయమూర్తి కార్తీక్‌రెడ్డి సూచించారు. మధిరలోని ముస్లిం మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో మండల లీగల్ సర్వీస్ అథారిటీ, హ్యూమన్ రైట్స్ పౌండేషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా, చెడు స్నేహాల జోలికి వెళ్లకుండా తల్లిదండ్రులు ఆశించిన రీతిలో మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేయూత మత్తు పదార్థాల బానిసల పునరావాస కేంద్రం డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, హ్యూమన్ రైట్స్ పౌండేషన్ నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు కోట వెంకట్, కన్నెపోగు వెంకటేశ్వర్లు, సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

## దాడి ఘటనపై స్పందించిన సీఐ మధు

*మధిరరూరల్, జూలై 3, ప్రభాతవార్త:*
మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో గత సోమవారం మహిళపై జరిగిన దాడికి సంబంధించి మధిర సీఐ మధు స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మధిర మండలం సిరిపురం గ్రామానికి చెందిన సుజాత అనే యువతికి బోనకల్ మండలం కలకోట గ్రామానికి చెందిన జార్జితో గత కొన్నేళ్ల క్రితం వివాహమైంది. వీరి కుటుంబంలో వివాదాల కారణంగా విడివిడిగా ఉంటున్నారు. ఇటీవల తల్లాడ మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జార్జి దుర్మరణం చెందాడు. అయితే హిందూ సంప్రదాయం ప్రకారం భర్త కర్మకాండలను ఆమె స్వగ్రామమైన సిరిపురంలోని ఏటి వద్ద సోమవారం నిర్వహిస్తుండగా కలకోట గ్రామానికి చెందిన కొంతమంది యువకులు సుజాత, ఆమె తల్లిదండ్రులను విచక్షణరహితంగా కొట్టారు. మా కుటుంబం, నాపై దాడి చేశారని బాధితులు మంగళవారం మధిరరూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ మధు ఆదేశాల మేరకు మధిరరూరల్ పోలీస్‌స్టేషన్‌లో నిందితులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ లక్ష్మీభార్గవి తెలిపారు.

# అసమర్థులను ప్రజలు గుర్తించి ఎన్నికల్లో ఇంటికి పంపించారు

### - ఐదేళ్లు హరిప్రియ చేసిందేమి లేదు-నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు నీరు అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే కోరం



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: గడిచిన ఐదేళ్లు ఎమ్మెల్యేగా హరిప్రియ నియోజకవర్గానికి చేసింది శూన్యమని ప్రజలు గమనించారు కాబట్టే ఎన్నికల్లో ఓడించి ఇంటికి పంపించారని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీతారామ ప్రాజెక్టు విషయంలో ఇల్లెందు నియోజకవర్గ ప్రజలను మోసం చేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. రోళ్లపాడులో సీతారామకు శంకుస్థాపన చేసి ఆనాడు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని ప్రగల్భాలు పలికి నేడు ఆ నీటిని ఖమ్మంకు తరలించి నియోజకవర్గ గిరిజనుల ఆశలపై నీళ్లు చల్లారని అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే ఈ విషయంలో ఎందుకు నోరుమెదపలేదని అన్నారు. చేతకాని తనం గురించి మాజీ ఎమ్మెల్యే మాట్లాడటం విడ్డూరంగా ఉందని చేతకాని వారు ఎవరనేది ప్రజలు గుర్తించే తగిన గుణపాఠం చెప్పారనే విషయాన్ని గుర్తెగకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పుడు అఖిలపక్షం పేరుతో నాయకులు సీతారామపై ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో ఏ ఒక్క నాయకుడైనా వచ్చి ప్రశ్నించాడా అని అన్నారు. సీతారామ ప్రాజెక్టు రీడిజైనింగ్ ఎవరి హయంలో జరిగింది అన్న విషయం కూడా తెలియకుండా నాయకులు మాట్లాడటం ఏమిటని అన్నారు. 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. నియోజకవర్గానికి 500 డబుల్ బెడ్‌రూంలను మంజూరు చేయించానని, 16సబ్‌స్టేషన్‌లను ఏర్పాటు చేయించానని గడిచిన ఐదేళ్లలో ఎమ్మెల్యేగా ఎన్ని డబుల్ బెడ్‌రూం ఇళ్లను తీసుకొచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా అబద్ధపు ప్రచారాలతో ప్రజలను నమ్మించే కార్యక్రమాలను మానుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో ఇల్లెందు నియోజకవర్గంను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఇప్పటికే రిగేషన్ మంత్రిని కలిసి సమస్యను వివరించానని ఇల్లెందు నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు నీటిని అందించి సస్యశ్యామలం చేస్తానని పేర్కొన్నారు. ఇల్లెందు నియోజకవర్గంలో ఎక్కువ శాతం కూలిపనులు చేసుకునే వారున్నారని వారందరికి ఉపాధి కల్పించే విధంగా ప్రణాళికలను రూపొందించే పనిలో ఉన్నామని తెలిపారు. అఖిలపక్షంగా అందరూ కలిసి వస్తే సమస్యపై ముఖ్యమంత్రితో చర్చించేందుకు తాను వస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియోల్, పులిగండ్ల మాధవరావు, ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, తాటి బిక్షం, పెద్దినేని హరినాథ్‌బాబు, గందె సదానందం, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గుబ్లాకుల వేలాన్ని నిరసిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: బొగ్గు బ్లాకుల వేలాన్ని నిరసిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను తెలంగాణ బొగ్గగని కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం దగ్ధం చేశారు. స్థానిక బుగ్గవాగు వద్ద బొగ్గు బ్లాకుల వేలాన్ని నిలిపివేయాలని సింగరేణిని కాపాడాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ వ్యవస్థాపకుడు దిండిగాల రాజేందర్, తెబొగకాసం బ్రాంచి ఉపాధ్యక్షుడు జాఫర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు బొగ్గు బ్లాకుల వేలాన్ని నిలిపివేయాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ వైఖరిని ఖండించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టినట్లు తెలిపారు. సింగరేణికి పుట్టినిల్లైన ఇల్లెందు ప్రాంతంతో పాటు సింగరేణి ప్రభావిత ప్రాంతాలలోని బొగ్గు బ్లాకులను వేలం వేయడం అనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర అని అన్నారు. ఇప్పటికైనా బొగ్గు బ్లాకుల వేలాన్ని నిలిపివేయాలని లేని పక్షంలో సింగరేణి ప్రాంతాలలో ఆందోళనలు ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఉద్యమాలు బీఆర్ఎస్‌కు కొత్తేమి కాదని ఉద్యమాల నుంచి పుట్టిందే బీఆర్ఎస్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిలివేరి సత్యనారాయణ, పరుచూరి వెంకటేశ్వర్లు, అబ్దుల్ నభి, గిన్నారపు రాజేశ్, హరికృష్ణ, దేరంగుల పోశం, ఎస్కే.ఖాజా, ఆదూరి రవి, బి.సత్యనారాయణ, చాంద్‌పాషా, లలిత్‌పాసి, రవికాంత్, మంగయ్య, వెంకన్న, మానియా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను త్వరితగతిని పరిష్కరించాలి

### -గుండాల మండలం శంభూనిగూడెం, శెట్టిపల్లిలో ఎమ్మెల్యే పర్యటన

### -ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్న ఎమ్మెల్యే-సమస్యలపై అధికారులతో సమీక్షా సమావేశం





గుండాల, ప్రభాతవార్త: గుండాల మండలంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విస్తృతంగా పర్యటించారు. బుధవారం గుండాల మండలంలోని శంభూనిగూడెం, శెట్టిపల్లి పంచాయితీలలో పర్యటించిన ఆయన నేరుగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు ఎకరువు పెట్టారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే సంబందిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు వీలైనంత త్వరంగా పరిష్కరించాలని ఆదేశించారు. తెలంగాణలో ప్రజాపాలన సాగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజలకు మెరుగైన పరిపాలన అందించే దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు. గిరిజన, మారుమూల ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా ప్రజాపాలనను సాగిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సమస్యలపై వెంటనే స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొడెం ముత్యమాచారి, సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య, ఎంపీటీసీ కె.కృష్ణారావు, మండల యువజన నాయకులు దార అశోక్, ముత్తాపురం మాజీ సర్పంచ్ పూనెం సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ మోకాళ్ల శంకర్, సీనియర్ నాయకులు మోకాళ్ల బుచ్చయ్య, ఇస్రార్, పల్లపు రాజేశ్; బొంగు చంద్రశేఖర్, సోషల్ మీడియా ఇంఛార్జీ మండలోజు కిరణ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి




ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: నేటి దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని పట్టణంలోని ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల ఎదుట పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించి బంద్‌నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా కోశాధికారి జె.గణేశ్ మాట్లాడుతూ వైద్య విద్య ప్రవేశపరీక్షలో ముందే ప్రశ్నా పత్రాన్ని లీక్ అయినట్లు ఒకే సెంటర్లో అందరికీ ఒకే రకమైన ర్యాకులు రావడంపై నీట్ పరీక్షల్లో అవకతవకలు జరిగిన ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో నిక్ష్పక్షపాతంగా విచారణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. పరీక్షలు నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పై కూడా విచారణ చేసి ఎన్‌టీఏ దాని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు న్యాయం చేయాలని నేడు దేశవ్యాప్తంగా బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బంద్‌కు విద్యాసంస్థలు సంపూర్ణ మద్దతు తెలియజేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, సాయి, సృజన, మమత, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# పోయిన ఫోన్‌ను రికవరీ చేసిన పోలీసులు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: పోలారం పంచాయతీ భద్రు తండాకు చెందిన బాణోత్ రాజేశ్ ఫోన్ పోవడంతో కొమరారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ ఆదేశాలతో పోలీస్‌స్టేషన్ ఎస్సై ఎం సోమేశ్వర్, టెక్‌టీం ఎం. ప్రసన్న కృషితో ఫోన్‌ను రికవరీ చేశారు. రికవరీ చేసిన ఫోన్‌ను బాధితుడు రాజేశ్‌కు అందజేశారు. దీంతో గ్రామస్థులు అభినందించడంతో పాటు ఖరీదైన ఫోన్ విషయంలో పోలీసులు ఎంతో కృషి చేసి రికవరీ చేయడం గొప్పవిషయమని అన్నారు.

# వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: వర్షా కాలంలో ఎటువంటి అంటు వ్యాధులు ప్రబలకుండా వార్డుల్లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను చేపడుతున్నట్లు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. బుధవారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో బాగంగా 3, 9 వార్డులలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులలో పారిశుద్ధ్య పనులను చేపట్టి చెత్తా చెదారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా వార్డులలో పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టాలని సమస్యలు లేకుండా ప్రతి పనిని పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రంలోనే ఇల్లెందు మున్సిపాలిటిని రోల్‌మోడల్‌గా తీర్చి దిద్దే కార్యక్రమంలో బాగంగా ముందస్తు కార్యక్రమాలను చేపడుతున్నామని ప్రజలు సైతం పారిశుద్ధ్యంపై సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, జవాన్లు పాల్గొన్నారు.

# రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ





*దమ్మపేట, జూలై 3 ప్రభాతవార్త:*
మండల కేంద్రం దమ్మపేటలో విశాల సహకార పరపతి సంఘం దమ్మపేట అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు అధ్యక్షతన రైతుభరోసాపై అభిప్రాయ సేకరణ ప్రత్యేక మహాజన సభ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా పథకం పేరుతో రానున్న రోజుల్లో రైతులు వ్యవసాయ పంటలు సాగు చేయడానికి ఉపయోగ పడే విధంగా ఈ పథకం అమలు చేసేందుకు గాను సలహాలు, సూచనల కొరకు వ్యవసాయ అధికారులు ఈ కార్యక్రమం నిర్వహించరు. ఈ సందర్భంగా ఎడిఎ అఫ్జల్‌భేగం మాట్లాడుతూ రైతులకు సాగు సహాయం కొరకు రైతు భరోసా అమలులో గతంలో జరిగిన ఇబ్బందులు పునరావృతం కాకుండా ఉండేందుకు నేరుగా రైతుల వద్ద ప్రభుత్వ ఆదేశాల మేరకు తాము అభిప్రాయ సేకరణ చేపడుతున్నామని అన్నారు. ప్రతీ అంశంలో మంచి చెడు ఉంటుందని రైతులు ఇచ్చిన విలువైన అభిప్రాయాలను తాము నమోదు చేసుకొని ప్రభుత్వానికి అందజేస్తామని అన్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ఈ పథకం అమలుపై ప్రభుత్వ ఆదేశాల మేరకు తాము పనిచేస్తున్నామని, సర్వే కూడా జరుగుతుందని అన్నారు. అంతే కాకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇజిఎస్ ద్వారా రైతులకు అదనంగా ఆదాయం చేకూర్చే విధంగా ములగ సాగుకు ఆర్థిక సహాయం చేస్తుందని అన్నారు. రైతులకు ములగ పంట వలన కూడా మంచి ఆదాయం వస్తుందని కావున జాబ్‌కార్డు ఉన్న రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఇదిలా ఉండగా రైతులు రైతుభరోసాపై పలు అంశాలను తెలిపారు కొందరు 5 ఎకరాల వరకూ రైతు భరోసా ఇవ్వాలని, మరికిందరు 10,15,20 ఎకరాల వరకూ ఇవ్వాలని, కౌలు రైతులకు మరియు పోడు భూములకు కూడా రైతు భరోసా ఇవ్వాలని కోరారు. ఏది ఏమైనా షరతులు లేకుండా రైతులను ప్రభుత్వం ఆదుకొని రైతు భరోసా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, కెవి సత్యనారాయణ, చిన్నశెట్టి యుగంధర్, కొయ్యల అచ్యుతరావు, డిస్ట్రిక్ కోపరేటివ్ ఆఫీస్ ఆడిటర్ సోమయ్య, పట్వారిగూడెం ఎఇఓ రవీంద్ర, కార్యదర్శి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ఆత్మహత్యాయత్నంకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి



*అశ్వారావుపేట రూరల్, జూలై 03 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నంకు కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని దళిత సంఘ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మాలమహానాడు, ఎంఆర్‌పిఎస్, నాయకపోడు కుల సంఘాల ఆధ్వర్యంలో స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విగ్రహం వద్ద ఎస్ఐ ఆత్మహత్యాయత్నంకు కారకులను శిక్షించాలని కోరుతూ వినతిపత్రం ఉంచారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని నిస్వార్థపరుడైన ఎస్ఐపై ఉన్నతాధికారులతో పాటు నలుగురు కానిస్టేబుల్స్ వేధింపుల వల్ల మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని అన్నారు. దళిత ఎస్ఐ కక్షసాధింపు చర్యలకు పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## నేడు విద్యా సంస్థల బంద్

*అశ్వారావుపేట రూరల్, జూలై 3 ప్రభాతవార్త:*
నీట్, నెట్ పరీక్షా పేపరు లీకేజీన నిరశిస్తూ విద్యార్థి యువజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటి పిలుపు మేరకు నేడు భారత్‌బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో విద్యా సంస్థలను గురువారం బంద్ చేస్తున్నట్లు తెలిపారు. అశ్వారావుపేట మండలంలోని ప్రైవేట పాఠశాలలు భారత్‌బంద్‌కు సెలవు ప్రకటించడం జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని కోరారు.

## కొత్త ట్రాఫిక్ రూల్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

*దమ్మపేట, జూలై 3 ప్రభాతవార్త:*
జూలై 1వ తేదీ నుండి మారిన కొత్త ట్రాఫిక్ రూల్స్ యొక్క జరీమానాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. సాధారణ నేరం గతంలో రూ.100 ఉండగా ప్రస్తుత జరీమానా రూ.500లని, రెడ్‌లైట్ ఉల్లంఘన మునుపటి జరీమానా రూ.100 కాగా ప్రస్తుతం రూ.500లని, అధారిటి ఆదేశాలను ధిక్కరించడం గతంలో రూ.500లు కాగా ఇప్పుడు రూ.2వేలు, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ గతంలో రూ.500లు, ఇప్పుడు రూ.5వేలు, అతివేగం గతంలో జరీమానా రూ.400లు కాగా ప్రస్తుతం రూ.5వేలు, మద్యంతో డ్రైవింగ్ గతంలో రూ.2వేలు కాగా ఇపుపడు రూ.10వేలు, రేసింగ్ మరిఉ స్పీడింగ్ గతంలో రూ.500లు, ఇప్పుడు రూ.5వేలు, హెల్మెట్ ధరించక పోవడం గతంలో రూ.100 కాగా ప్రస్తుతం రూ.1000తో పాటు మూడు నెలల లెసెన్సు రద్దు, సీట్‌బెల్ట్ ధరించక పోవడం మునుపటి జరీమానా రూ.100 కాగా ప్రస్తుతం జరీమానా రూ.1000, ద్విచక్రవాహనాలపై ట్రిపుల్ రైడింగ్ జరీమానా రూ.1200లు, ద్విచక్రవాహనాలపై ఓవర్‌లోడ్ గతంలో రూ.100 కాగా ప్రస్తుతం జరీమానా రూ.2వేలుమరియు మూడు నెలలకు లైసెన్స్ రద్దు, భీమా లేకుండా డ్రైవింగ్ మునేపటి జరీమానా రూ.1000 కాగా ప్రస్తుతం జరీమానా రూ.2వేలుకు పెంచడం జరిగిందని కావున వాహన దారులు నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని పేర్కొన్నారు.

## సిపిఆర్ చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడిన ఆర్ఎంపి కేశవ్

*దమ్మపేట, జూలై 3 ప్రభాతవార్త:*



ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న ఓ వ్యక్తిని ఆర్ఎంపి డాక్టర్ కేశవ్ సిపిఆర్ చేసి కాపాడిన సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని ముష్టిబండ గ్రామానికి చెందిన జగన్నాధపురపు సత్యనారాయణ ఉదయం పొలానికి వెళ్ళగా అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న గ్రామీణ వైద్యులు ఆర్ఎంపి కేశవ్ గౌడ్ హుటాహుటీన అక్కడకు చేరుకొని అతనికి సిపిఆర్ చేసి శ్వాస తీసుకునే విధంగా చర్యలు తీసుకున్నారు. అదే విధంగా కేశవ్ ఆర్ఎంపి కావడంతో ప్రాథమిక చికిత్స అందించాడు. అనంతరం సత్యనారాయణను మెరుగైన వైద్యం కోసం సత్తుపల్లి తరలించారు. విషయం తెలియగానే పొలానికి వచ్చి నిండు ప్రాణాన్ని కాపాడిన కేశవ్‌ను స్థానికులతో పాటు కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## పాఠశాలలో మొక్కలు నాటిన ఉపాధ్యాయులు



*దమ్మపేట,ఏజెన్సీ,జులై,3 ; ప్రభాతవార్త ;*
ఈకో క్లబ్ అండ్ ఎన్‌జిసిలో భాగంగా దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాదా ్యయుల అధ్వర్యంలో బుదవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని అందరం భాద్యతగా పరిసక్షించుకుందాం అన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కను నాటాలన్నారు. ఈకార్యక్రమంలో టి. ఉషారాణి, పాకనాటి శ్రీనివాసరావు, పి. రాంబాబు, ఎం. భాస్కరచారి, కె. జగదీశ్వరి, బి. అమృత కుమారి, అర్. నాగేశ్వరావు, ఎ. శ్రీనివాసరావు, టి. భాగ్యలక్ష్మి, బి. విజయ, సరేష్, మల్లేశ్వరావు, మోహన్‌రావు, కొండలరవు తదితరులు పాల్గోన్నారు.

## 75వ వన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



*అశ్వారావుపేట రూరల్, జూలై 3 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట మండలంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 75వ వన మహోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. అశ్వారావుపేట బీట్ పరిధిలోని పాపిడిగూడెం ప్లాంటేషన్‌లో విద్యార్థులతో కలిసి జారె మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మొక్కల ఆవశ్యకతపై ఎమ్మెల్యే మాట్లాడారు. మొక్కల పెంపకం వలన స్వచ్ఛమైన గాలి, మానవాళికి ఆక్సిజన్ లభిస్తుందని ప్రకృతి ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందని అన్నారు. అడవుల వలన వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని తద్వారా పాడిపంటలతో ప్రజలు శుభిక్షంగా ఉంటారని అన్నారు. అడవులకు ధీటుగా మొక్కలు పెంచి భావితరాల వారికి స్వచ్ఛమైన వాతావరణం అందించాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతీ మొక్క బ్రతికే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ఎఫ్‌డిఓ దామోదర్ రెడ్డి, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, ఎంపిటిసిలు, తహశీల్దార్, ఎంపిడిఓ, రేంజ్ అధికారులు, అటవీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఊట్లపల్లిలో పర్యటించిన ఎమ్మెల్యే జారె:
మండల పర్యటనలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే జారె మండలంలోని



ఊట్లపల్లి గ్రామంలో బుధవారం పర్యటించారు. ఇటీవల కురిసిన వర్షాలకు కొన్నిచోట్ల రోడ్లు కోతకు గురి కావడంతో స్వయంగా వాటిని పరిశీలించిన జారె వెంటనే మరమ్మత్తులు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా గ్రామస్థులను పలకరిస్తూ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతీ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి రమేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అయోమయం అగమ్యగోచరం

-బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీస్తున్న విలీన ప్రాంత ప్రజలు
-విలీన 5 పంచాయతీలు తెలంగాణలో కలపాలని వేడుకోలు
-కలిపేందుకు కృషి చేస్తానన్న రేవంత్‌రెడ్డి హామీపై కోటి ఆశలు
-మంత్రి తుమ్మల శపథంతో వెల్లువిరిసిన హర్షాతిరేకాలు
-ఇరు ర్రాష్టాల సీఎంల భేటీపై ఆసక్తిగా ఎదురుచూపులు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనలో విభజన చట్టాల్లో భాగంగా భద్రాచలం మినహా చుట్టూరు గల 7 మండలాలు ఆంధ్ర రాష్ట్రంలో కలిసాయి. ఇందులో భద్రాచలంకు ఆనుకుని ఉన్న ఎటపాక, గుండాల, పిచ్చుకలపాడు, కన్నాయిగూడెం, పురుషోత్తపట్నం 5 గ్రామపంచాయతీలు ఆంధ్రలో విలీనమయ్యాయి. ఇదిలా ఉండగా .. 2022వ సంవత్సరంలో భద్రాచలం వద్ద సంబవించిన జలప్రళయం విషయం తెలిసిందే. ఈ ప్రళయ భీభత్సానికి అధికంగా ప్రభావితమైంది విలీన ప్రాంతంలోని ఆ పంచాయతీల ప్రజలే. భద్రాచలం వద్ద గత తెలంగాణ ప్రభుత్వంలో హయాంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ భద్రాద్రిలోనే బస చేసి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించి అధికారులను అప్రమత్తం చేశారు. ముంపు ప్రాంతంలో ప్రజలు ఎవరు లేకుండా పునరావాస కేంద్రాలకు తరలించి యుద్దప్రాతిపదికన ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి జిల్లా అదికార యంత్రాంగం మొత్తం భద్రాచలంలోనే ఉండి ఎటువంటి ప్రాణనష్టం కలగకుండా విధి నిర్వహణలో నిమగ్నమయ్యారు. ఎప్పటికప్పుడు భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం, చర్లలోని వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేసి పునరావాస కేంద్రాలకు తరలించి, వరదల్లో చిక్కుకున్న వారిని వెంటనే హెలికాప్టర్ ద్వారా రక్షించడంలోను, అదేవిధంగా హెలికాప్టర్‌లో నిత్యావసర వస్తువులు పంపించడంలో సఫలీకృతం అయ్యారు. అదేవిధంగా సకాలంలో రిస్క్యూటీంలను తీసుకుని వచ్చి విశేష సేవలందిందించారు. అప్పటి భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్‌లు తమ సేవలను అందించి ప్రజలను కాపాడగలిగారు.



కానీ విలీన ప్రాంతంలో ఇంతటి క్షేత్రస్థాయిలో ప్రజలను సంరక్షించుకోవడంలో ఆంధ్రప్రదేశ్‌లోని గత ప్రభుత్వ యంత్రాంగం విఫలం అయింది. గోదావరి వరద నీరు ఇండ్లలోకి చేరేంత వరకు కూడా ప్రజలను అప్రమత్తం చేయడంలో, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరవేయడంలో శ్రద్ద వహించలేదు. భద్రాచలం సమీపంలోని గల విలీన ప్రాంతంలో ఎటపాక మండల కేంద్రంగా ఉండగా, రక్షకభట నిలయం (పోలీసుస్టేషన్) పూర్తిగా నీటిలో మునిగిపోయింది. చివరకు రక్షక భటకులకే స్వచ్చందం సేవా సంఘాలు అన్నదానం చేశాయి కానీ ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందలేదని విమర్శలు ఉన్నాయంటే అతిశయోక్తి కలుగకమానదు. ఇక అక్కడి ప్రజలు పరిస్థితి చెప్పనవసరం లేదు. గోదావరి వరద తాకిడి ఊరిలోకి ప్రవేశించడంతో ముటా ముల్లే సర్దుకోవడానికి కూడా సమయం లేకుండా పోయింది. మరికొంతమంది ప్రజలు వరద ఎక్కువగా రాదులే అనే ధీమాతో ఇండ్లపై గల డబ్బాలు ఎక్కడంతో గోదావరి వరద పెరుగుతూనే వచ్చింది కానీ తగ్గలేదు. బయటకు ఎటువైపు అయినా వెళ్దామన్న చుట్టూరు గోదావరి నీరు ప్రవేశించి ద్వీపకల్పంలా మారిపోయింది. దీంతో తిండి తిప్పలు లేక ఆ డబ్బాలపైనే మగ్గిపోయారు. క్రిమికీటకాలు, విషసర్పాలు నదిలో కొట్టుకుని వచ్చి ఇండ్లలోకి చేరాయి. అక్కడక్కడ మొసలి పిల్లలు ప్రత్యక్షం అయ్యి మరింత భయబ్రాంతులకు గురిచేశాయి. గోదావరి ఇంకా పెరిగి మేము కూడా కొట్టుకుపోతామనే ప్రాణభయంతో అరచేతిలో ప్రాణాలను పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ కంటిపై కునుకు లేకుండా, ఏమి చేయాలో పాలుపోగా వారి అరుపులు అరణ్యరోదనగానే మిగిలాయి.

విలీన ప్రాంత ప్రజల ఆర్తనాధాలు విన్న భద్రాచలం వద్ద తెలంగాణ ప్రభుత్వ యంత్రాంగం రిస్క్యూటీంలను పంపించి కొందరు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి ప్రయత్నించారు. అదేవిధంగా ఎటపాక వద్ద గోదావరి వరద ఉధృతికి కరకట్ట వెడల్పు సన్నపడుతూ వచ్చింది. అదేవిధంగా ఒక స్లూయిస్ లీక్ అవ్వడంతో రిస్క్యూటీంలు ఇసుక బస్తాలను వేసి అదుపు చేశారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఎటపాక ప్రాంతం పరిస్థితిని సమీక్షించారు. అక్కడి ప్రజలను అప్రమత్తం చేశారు. గోదావరి ఉధృతి 72 అడుగులు చేరుకోగానే అర్ధరాత్రి 2 గంటల సమయంలో గోదావరి కరకట్టపై నుంచి వరద నీరు ఊరిలోకి రావడం ప్రారంబించింది. ఈ ప్రక్రియ ఒక గంట వరకు కొనసాగి గోదావరి ఉధృతి క్రమక్రమంగా గోదావరి తగ్గడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కానీ గోదావరి వరద ఉన్న మూడు, నాలుగు రోజులు నిద్రాహారాలు మాని విలీన ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీసారు.

**-విలీన 5 పంచాయతీలు తెలంగాణలో కలపాలని వేడుకోలు**
గోదావరి వరదల అనంతరం సమస్యలను ఎదుర్కొన్న విలీన ప్రాంత ప్రజలు ఆంధ్రాలో ఉన్న 5 పంచాయతీలైన ఎటపాక, పిచ్చుకలపాడు, కన్నాయిగూడెం, గుండాల, పురుషోత్తపట్నంలను తెలంగాణలోనే కలపాలని ఉద్యమించారు. ససేమిరా అంటూ నిరసనలు వ్యక్తం చేశారు. ఈ విషయమై ఇరు రాష్ట్రాల ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ యంత్రాంగాన్ని వేడుకున్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సైతం ఆ గ్రామపంచాయతీలను కలపాలని డిమాండ్ చేశారు. కానీ గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని మంత్రులు ఎగతాలిగా మాట్లాడి హేళన చేశారు. కానీ వారికి విలీన ప్రాంత ప్రజలే సమాధానం ఇచ్చారు. పరిపాలన సౌలభ్యం కోసం ఎన్ని సార్లు పంచాయతీలను తెలంగాణలో కలపాలని మొరపెట్టుకున్నా పెడచెవిన పెట్టారని, కానీ నేడు అరచేతిలో ప్రాణాలను పెట్టుకుని దయనీయ పరిస్థితులను ఎదుర్కొన్నామని, మా సమస్యను గుర్తించి



పరిష్కరించాలని వేడుకున్నారు. ఎన్నిసార్లు విన్నవించినా ఆ వినతులు కాగితాలకే పరిమితం అయ్యాయని మండిపడ్డారు. మళ్ళీ జూలై మాసం రానే వచ్చింది. గోదావరి ఉపద్రవం ఏ విధంగా సంభవిస్తుందోనని బిక్కుబిక్కుంటున్నారు. ఆ ఐదు గ్రామపంచాయతీలను కలిపేందుకు కృషి చేయాలని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావును విలీన ప్రాంత ప్రజలు మంగళవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలను కలవడానికి కసరత్తులు చేస్తున్నారు.

**-కలిపేందుకు కృషి చేస్తానన్న రేవంత్‌రెడ్డి హామీపై కోటి ఆశలు**
తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల ముందు ఎన్నికల ప్రచారం నిమిత్తం హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా భద్రాచలంకు పీసీసీ ఛీఫ్ హోదాలో వచ్చిన ఎనుముల రేవంత్‌రెడ్డి దృష్టికి విలీన ప్రాంత ప్రజలు ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్న పొదెం వీరయ్య సమక్షంలో 5 గ్రామపంచాయతీలను తెలంగాణలో కాలపాలని కోరగా సానుకూలంగా స్పందించిన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాగానే 5 గ్రామపంచాయతీలు తెలంగాణలో కలిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పథకాన్ని భద్రాచలం పట్టణంలో ప్రారంభించారు. ఈ సమయంలో కూడా పంచాయతీల ప్రస్తావన లేవనెత్తారు. భద్రాద్రి అభివృద్ధికి ప్రధాన అంశం ఆ పంచాయతీలేనని, ఖచ్చితంగా ఇచ్చిన మాట ప్రకారం ఆ పంచాయతీలను తెలంగాణలో కలుపేందుకు కంకణ బద్దున్ని అవుతానని పేర్కొన్నారు. దీంతో రేవంత్‌రెడ్డి హామీపై విలీన ప్రాంత ప్రజలు, భద్రాద్రి వాసులు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు.

**-మంత్రి తుమ్మల శపథంతో వెల్లువిరిసిన హర్షాతిరేకాలు**
తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మరలా మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. భద్రాద్రి అభివృద్ధిలో ఆది నుంచి తుమ్మల మార్క్ ఉందని, మంత్రిగా తుమ్మల హయాంలోనే కరకట్ట నిర్మాణం జరిగిందని, కరకట్ట నిర్మాణంలో నిర్ధిష్ట ప్రణాళిక వల్లనే సురక్షితంగా ఉన్నామని గోదావరి వరదల సమయంలో భద్రాద్రి వాసులందరూ తుమ్మల నాగేశ్వరరావును తలుచుకున్నారు. అదే తరహాలో భద్రాద్రిపై తుమ్మలకు ఉన్న మక్కువను మరో సారి రుజువు చేసుకున్నారు. ఇటీవల ఖమ్మంలోని తుమ్మల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆ ఐదు పంచాయతీలను ఇవ్వాలని ఏపీ ప్రభుత్వాన్ని అడుగుతామని, విభజన చట్టంపై ఉమ్మడి చర్చల్లో ప్రస్తావిస్తామని పేర్కొన్నారు. దీంతో విలీన ప్రాంత ప్రజల్లోను, భద్రాద్రి వాసుల్లోనే ఆశలు చిగురించాయి. తుమ్మల శపథంపై సర్వత్రా హర్షాతిరేకాలు వెల్లువెత్తాయి.

**-ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీపై ఆసక్తిగా ఎదురుచూపులు**
ఈ నెల 6వ తేదీన ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి భేటీ జరగనుంది. ఈ భేటీలో విభజన చట్టాలపై చర్చించనున్నారు. ఈ చర్యల్లోనే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి విలీనమైన ఆ పంచాయతీలను తిరిగి తెలంగాణాలో కలపాలని కోరుతామని పేర్కొన్నారు. ఈ భేటీ అనంతరం వచ్చే ఫలితంపై ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఏది ఏమైనా విలీన ప్రాంత ప్రజలు, ఇటు భద్రాద్రి వాసులు విలీన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

# అకాడమీలపై నిఘా

ప్రశ్నార్థకంగా విద్యార్థుల భవితవ్యం
విద్యను వ్యాపారంగా మార్చుతున్న కోచింగ్ సెంటర్లు
నీట్ ర్యాంకుల మాటున దగా
గాడి తప్పుతున్న ఇంటర్ విద్యావ్యవస్థ
ఆకాడమీలకు అపన్నహస్తం అందిస్తున్న ఓ అధికారి
చేతులు మారుతున్న లక్షలాది రూపాయలు

**ఖమ్మం ప్రభాతవార్త:**
ఖమ్మంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్త మవుతోంది. ఇంటర్ విద్యా గాడి తప్పుతోంది. విద్యావ్యవస్థను కాపాడాల్సిన ఓ అధికారి అడ్డగోలు పనులకు అభయహస్తం అందిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఆకాడమీలు,కోచింగ్ సెంటర్ల పేరుతో కొందరు నిర్వహకులు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల మద్య వారి తల్లిదంద్రుల మద్య ర్యాంకుల మాటున పోటితత్వాన్ని జోడించి కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు. ఖమ్మం కేంద్రంగా కొందరు వ్యక్తులు బ్రాంచీలకు బ్రాంచీలు ఏర్పాటు చేసి నీట్ పరీక్షల్లో ర్యాంకులు సంపాదిస్తామని ప్రచారాన్ని చేపడుతూ అమాయక గ్రామీణ, మద్యతరగతి విద్యార్థులను ఎమర్చి లక్షలాది రూపాయలు ఫీజులు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇంటర్మీడియట్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు కాలేజిలకు వెళ్లి చదువుకోవాల్సి ఉండగా, కాలేజీలకు వెళ్లకుండా ఆయా కళాశాలల్లో అడ్మిషన్ పొంది ఇటు కాలేజీలతోనూ అటు ఆకాడమీలతోనూ లోపాయికారి ఒప్పందాన్ని కుదుర్చుకొని కోచింగ్ సెంటర్లలో నిరంతరం అక్కడే హాస్టల్లో ఉంటూ నీట్ పరీక్షకు ఫ్రిపేర్ అవుతున్నారు. అటువంటి విద్యార్థులపై నిఘా మొదలైంది. ఎవరైతే కాలేజిలకు వెళ్లకుండా అటెండెన్స్ పడకుండా కోచింగ్ సెంటర్లకే పరిమితమై ఉంటారో వారి వివరాలను తోటి విద్యార్థులనుంచి సేకరించి ఆయా విద్యార్థుల వివరాలను పొందుపర్చి కోచింగ్ సెంటర్లలో ఎంతమంది అయితే అక్కడే హాస్టల్లో ఉండి ఫ్రిపేర్ అవుతున్నారో ఆయా విద్యార్థుల డేటాను గోప్యంగా [illegible] సేకరిస్తున్నట్లు సమాచారం. ఎంత మంది విద్యార్థులు ఆకాడమీ, కోచింగ్ సెంటర్లలో మకాం వేసి నీట్ పరీక్షలకు ఫ్రీపేర్ అవుతున్నారో అటువంటి విద్యార్థులను గుర్తించే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ఇదే వాస్తవమని విచారణలో వెల్లడైతే ఇటు విద్యార్థుల భవితత్వ్యం ఆగమ్య గోచరంగా తయారుకానుంది. మరోవైపు ఇంటర్ విద్యావ్యవస్థను కాపాడాల్సిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే అవకాశాలు కూడా మెండుగా ఉన్నట్లు తెలుస్తోంది.

**- ఆకాడమీలకు అపన్నహస్తం అందిస్తున్న ఓ అధికారి -**
ఖమ్మం కేంద్రంగా కొంతమంది ఆకాడమీలను, కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేసుకొని దనార్జనే ద్యేయంగా పనిచేస్తున్నారు. ర్యాంకుల మాటున కోట్లాది రూపాయలు పోగేసుకుంటున్నారు. గత కొన్నేళ్లుగా ఈ వ్యవహారం గుట్టుచప్పుడుగా కొనసాగుతుంది. కాలక్రమేణా వీరి వ్యవహారం బజారుపాలు కావడంతో ఆసలు దీని వెనుక ఎవరు ఉన్నారన్న దానిపై ఉన్నతాధికారులు ఆరా తీసే పనిలో ఉండగా దీనికి ఓ కీలక అధికారి ప్రధాన సూత్రదారిగా వెనుక ఉండి అభయహస్తం అందిస్తున్నట్లు గుర్తించినట్లు సమాచారం.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యాసంస్థను గాడిలో పెట్టాల్సిన ఆ అధికారే ఆకాడమీలకు ఆజ్యం పోసి తన చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆకాడమీలు, కోచింగ్ సెంటర్లు తమ పరిధిలో లేవనే సాకు చూపి ఆయా సెంటర్లకు సెంట్రల్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా ఆ అధికారి నిలుస్తున్నారంటే పరిస్థితి ఏ స్దాయిలో ఉందో ఉన్నతాస్దాయి అధికారులే ఆలోచించాలి.

**- ఆకాడమీల్లో చేరిన విద్యార్థులు 90శాతం మంది ఫెయిల్ -**
నీట్ పరీక్ష ఫలితాల్లో తమ ఆకాడమీ ప్రభంజనం సృష్టిస్తుందని, ప్రభుత్వ ఎంబిబిఎస్ సీట్లలో క్లీన్ ‌చీఫ్ చేశామని మనల్ని ఎవడు ఆపేది అని కరపత్రాలు ముద్రించి ఆమాయకుల విద్యార్థుల వారి తల్లిదండ్రులను ప్రలోభాలకు గురిచేసి సొమ్ము చేసుకుంటున్న ఆకాడమీలో దాదాపు 90శాతం మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. కేవలం 10శాతం మంది విద్యార్థుల్లో పట్టుమని వేళ్లపై లెక్కించే వారికి కూడా ర్యాంకులు వచ్చిన దాఖలాలు లేవు. దాదాపు 800 మంది కోచింగ్ తీసుకుంటే కేవలం 10శాతం మందికి మాత్రమే అర్హత సాధించారు. మిగిలిన సుమారు 720 మంది ఫెయిలయ్యి లక్షలాది రూపాయలు పోగొట్టుకొని ఏడాది మొత్తం నష్టపోయి ఇంటిముఖం పట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాయకష్టం చేసి లక్షలాది రూపాయలు పోగేసి విద్యార్థులకు ఫీజులు చెల్లిస్తే ఆ ఫీజులు రూపంలో కోట్ల రూపాయలు కొల్లగొట్టి విద్యను ఒక వ్యాపారంగా మలుచుకొని పిల్లల భవిష్యత్తుపై ఆకాడమీలు ఆటలాడుతున్నాయి. ర్యాంకులు సాధించిన విద్యార్థుల ఫోటోలు కరపత్రాల్లో, బ్రోచర్లలో ప్రచురించి గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు. మరి వందలాది మంది విద్యార్థులు ఫెయిలవుతుంటే వారికి ఎవరు సమాధానం చెప్పాలి...? ఫెయిలయితే విద్యార్థుల తప్పు... ర్యాంకులు సాధిస్తే అది ఆకాడమీల గొప్ప సమాజంలో ఇది కొనసాగుతున్న తంతు. ఫెయిలయిన విద్యార్థులకు వడ్డీతో సహా ఫీజులు మొత్తం తిరిగి చెల్లించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నీతిగా నిజాయితిగా విద్యనే ధర్మంగా, సామాజిక సేవగా భావించే ఆకాడమీలు ఉంటే తిరగి వారు సొమ్మువారికి చెల్లించాల్సి ఉంటుంది. కానీ నేడు అటువంటి ధర్మమార్గం ఎక్కడైనా కనిపిస్తుందా అంటే లేదనే చెప్పుకోవాలి.



**- ఏరియాకు ఒక బ్రాంచ్ -**
విద్యార్థుల జీవితాలతో, వారి భవితవ్యంతో ఆటలాడుకునేందుకు కొందరు వ్యక్తులు రాయల్‌గా ఫోజులు కొడుతూ అక్రమార్గంలో అడ్డదారిలో సొమ్మును పోగేసుకునేందుకు విద్యార్థులే పెట్టుబడిగా ఎంచుకొని తప్పుడు ప్రచారాన్ని చేపడుతూ ర్యాంకులు మా ఆకాడమీలోనే ఎక్కువ స్థానాలు వచ్చాయని ప్రచారాలు చేపడుతూ బ్రాంచీలకు బ్రాంచీలు ఏర్పాటు చేస్తున్నారు. ఓ ఆకాడమీ సంస్థ ఏకంగా టిఆర్ఎస్ కార్యాలయం ఎదురుగా ఒక బ్రాంచీని, ఇది చాలదు అన్నట్లుగా ఎన్‌టిఆర్ సర్కిల్ బైపాస్ రోడ్డులో మరో మూడు బహుళ అంతస్తులను అద్దెకు తీసుకొని మరో బ్రాంచ్‌ను ఏర్పాటు చేసుకొన్నారు. ఇది చాలదు అన్నట్లుగా బల్లేపల్లిలో కూడా మరోబ్రాంచిని స్థాపించారంటే వారి ఆగడాలు ఏ స్థాయిలో ఉన్నాయో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచన చేయాలి. వాస్తవంగా ఇంటర్మీడియట్ విద్యనభ్యసించే కాలేజీల్లోనే ఇంటర్‌తో పాటు వారు ఎంచుకున్న ఎంట్రన్స్ టెస్టులపై శిక్షణ ఇస్తుంటారు. అవి చాలదు అన్నట్లుగా కాలేజిలకు ఎగనామం పెట్టి కోచింగ్ సెంటర్లలోనే రాత్రింబవళ్ల వసతి సౌకర్యాలతో కలిపి లక్షలాది రూపాయలు చెల్లించి అవగాహన లేని, అనుభవం లేని నిరుద్యోగ ఉపాద్యాయులు కొందరి చేత నీట్ కోచింగ్‌ను తీసుకోవడం విశేషం. ప్రాంతానికి ఒక బ్రాంచిని ఏర్పాటు చేస్తున్నారంటేనే అది సక్రమమైన పద్దతి కాదని ప్రజలు గుర్తించాలి. అనుమతులు పొందిన కాలేజిల్లో విద్యార్థుల అడ్మిషన్ల ఎక్కువగా ఉండాలి. వారికి ఆదాయ మార్గాలు అదే స్థాయిలో రావాలి. కానీ ఎటువంటి అనుమతులు లేని ఆకాడమీలకు కోట్లాది రూపాయలు కొన్ని నెలల వ్యవధిలోనే వస్తున్నాయంటే అడ్డగోలు అక్రమార్గం ఏ స్దాయిలో ఉందో అధికారులు ఇటు అనుమతులు పొందిన జూనియర్ కళాశాలలు గుర్తించాల్సి ఉంది.

**- ఇంటర్ విద్యార్థులు ఆకాడమీల్లో ఉంటే చర్యలు తప్పవు -**
**ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె.రవిబాబు**



ఆకాడమీలు, కోచింగ్ సెంటర్లలో రాత్రింబవళ్ల హాస్టల్లో ఉంటూ కాలేజిలకు రాకుండా ఇంటర్మీడియట్ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న ఆకాడమీలు, కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకుంటామని ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె.రవిబాబు ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు. ఆకాడమీలు, కోచింగ్ సెంటర్లు తమ పరిధిలో లేవని, ఆయా కోచింగ్ సెంటర్లలో ఇంటర్మీడియట్ విద్యార్థులు కోచింగ్ తీసుకుంటే విచారించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అటువంటి సంస్థలకు నోటిసులు జారీ చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్‌కు ఆకాడమీలు కోచింగ్ సెంటర్ల వ్యవహారాన్ని తీసుకువెళ్తామని, ఆయా కోచింగ్ సెంటర్లపై దాడులు నిర్వహించేందుకు రెవిన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో ఒక కమిటిని ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ ఓ విషయం చెప్పాల్సి ఉంది. "దొంగలను పట్టుకోవాల్సిన యాజమానే దొంగలకు సద్దులు మోయడం" అనే సామేత గుర్తుకు వస్తుందని... అధికారుల పరిస్థితి అట్లా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు చర్చించుకోవడం విశేషం. మొత్తం మీద ఆకాడమీల్లో కోచింగ్ తీసుకునే విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్ధకంగా మారే ప్రమాదం లేకపోలేదు.

# సత్తుపల్లిలో కథం తొక్కిన వన మహోత్సవ ర్యాలీ

ర్యాలీలో అగ్ర భాగాన మంత్రులు, ఎమ్మెల్యే, అధికారులు

**సత్తుపల్లి, జూలై 3, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం ఆశా స్వచ్ఛంధ సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన వన మహోత్సవ ర్యాలీ దిగ్విజయంగా జరిగింది. ఈ ర్యాలీ జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ప్రధాన రహదారి మీదుగా సత్తుపల్లి రింగ్ సెంటర్ వరకు నిర్వహించగా, ఈ ర్యాలీలో అగ్ర భాగాన స్థానిక ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ ఆధ్వర్యంలో రాష్ట్ర అటవీదేవాదయశాఖా మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర రెవెన్యూ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు అగ్ర భాగాన ఉండగా, అటవీశాఖ ఉన్నతాధికారులు వివిధ ప్రైవేటు కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు, వివధ వర్గాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొనడం జరిగింది. ఈ ర్యాలీని ముందుగా అటవీ,దేవాదయ శాఖ మంత్రి కొండా సురేఖ జెండా ఊపి ప్రారంభించగా, ర్యాలీ ముందుగా చింతూరు నుండి వచ్చిన ఆదివాసీ గిరిజనులు కొమ్ము నృత్యాలతో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నడిచింది. ర్యాలీలో " పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు " .... "ప్రతి ఒక్కరు మొక్కను నాటండి ... పర్యావరణాన్ని రక్షించండి " .... "ఒకొక్క వ్యక్తి ఒకొక్క మొక్క నాటాలి" అంటూ తదితర నినాధాలతో విద్యార్థినీ, విద్యార్థులతో పాటు వివిధ శాఖల అధికారులు వన మహోత్సవాన్నివిజయవంతం చేయాలని ర్యాలీలో కథం తొక్కారు.







ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ సైన్స్ టెక్నాలజీ శాఖల ప్రిన్సిపుల్ కార్యదర్శి అహ్మద్ నదీమ్, పోలీష్ కమిషనర్ సునీల్‌దత్, కొత్తగూడెం సర్కిల్ ముఖ్య అటవీ సంరక్షణ అధికారి డి. భీమా నాయక్, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్ధ విక్రమ్ సింగ్, కమాండెంట్ వెంకట రాములు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డా. మట్టా దయానంద్, కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, దొడ్డా శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అద్యక్షుల నారాయణవరపు శ్రీనివాస్, ఉడతనేని అప్పారావు, ప్రముఖ వ్యాపార వేత్త వందనపు సత్యనారాయణ, పింగలి శామ్యుల్, కౌన్సిలర్‌లు కంటె నాగలక్ష్మీ, మందపాటి పద్మావతి జ్యోతి, గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, ఇమ్మడి ప్రసాద్, కమల్‌పాషా, మందపాటి ముత్తారెడ్డి, ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు లింగారెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మధు సుధన్‌రావు, నాయుడు వెంకటేశ్వరరావు తదితరులతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంత్రులకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే దంపతులు

**సత్తుపల్లి, జూలై 3, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్నన్న వన మహోత్సవ కార్యక్రమానికి హైదరాబాదు నుండి సత్తుపల్లికి ప్రత్యేక హెలికాప్టర్‌లో బుధవారం ఉదయం చేరుకున్న రాష్ట్ర అటవీ,దేవాదయశాఖ మంత్రి కొండా సురేఖ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్‌లు వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం మండలంలోని గొల్లగూడెం ప్రదేశం వద్ద అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనమహోత్సవ కార్యక్రమంలో పై ఇరువురు మంత్రులు పాల్గొని వివిధ రకాల అటవీ మొక్కలు నాటడం జరిగింది. అక్కడి నుండి రోడ్డు మార్గంగా సింగరేణి గెస్ట్‌హౌస్ వద్దకు చేరుకున్న మంత్రి కొండా సురేఖ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. తొలి సారిగా సత్తుపల్లి నియోజకవర్గానికి వచ్చిన మంత్రి సురేఖకు స్థానిక ఎమ్మెల్యే



డా. మట్టా రాఘమయి దయానంద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీసులు వివిధ వర్గాల ప్రజల నుండి అపూర్వ స్వాగతం లభించింది. కల్లూరు ఏసీపి అనిశెట్టి రఘు, సింగరేణి జీఎం ఎం . షాలెం రాజు, జేవీఆర్ , కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎన్‌వీఆర్ ప్రహ్లాద్, ఎంవి. నర్సింహారావులు మంత్రి సురేఖకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.




## ఏజెన్సీలో సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

- ప్రజలకు పల్లెల్లో అవగాహన కల్పించాలి
- 108, 104 మొబైల్ టీమ్‌లు అలర్ట్‌గా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలి
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 3 :*

వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించి ప్రభుత్వ వైద్యశాలలు భేష్ అనిపించేలా పనిచేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు పినపాక నియోజకవర్గంలోని పీహెచ్‌సీలు, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సబ్‌సెంటర్ల వైద్యాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆస్పత్రులకు వచ్చే ప్రజలకు వైద్యంపై భరోసా కల్పించాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని నిత్యం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో టైఫాయిట్, చికెన్‌గున్యా, మలేరియా, డెంగ్యూ వంటి రోగాలు ప్రభలకుండా ఆశావర్కర్లు, హెల్త్‌సెంటర్లు,



సబ్‌సెంటర్ల వైద్యసిబ్బంది గ్రామాల్లో ప్రజలకు సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పించాలన్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, అందరూ సమన్వ యంతో పనిచేయాలన్నారు. 108, 104 మొబైల్ టీమ్‌లు ఎప్పటికప్పుడు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తొలుత ఆయా ఆస్పత్రుల్లోని సమస్యలను తెలుసుకొని గ్రాంట్లు వచ్చే విధంగా కృషిచేస్తానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో రాజ్‌కుమార్, మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, ఆయా పీహెచ్‌సీల వైద్యులు శైలేష్, సంకీర్త, మనీష్‌రెడ్డి, శృతి, మధు, రేవంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## కోల్ బ్లాకుల వేలం ఆపాలి

- కోల్ ఫైట్‌కు ట్రేడ్ యూనియన్లు రెడీ కావాలి
- ప్రజల భాగస్వామ్యం అవసరం
- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 3 :*



రాష్ట్రంలోని కోల్‌బ్లాక్‌ల వేలం ఆపాలని, కోల్‌బ్లాకుల వేలాన్ని వ్యతిరేకిస్తూ కేంద్రంపై ఫైట్‌కు సింగరేణిలోని ట్రేడ్ యూనియన్లు రెడీగా ఉన్నాయని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణాకు మణిహారంగా ఉన్న సింగరేణిని కాపాడుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కదలాలని పిలుపునిచ్చారు. కోల్ బ్లాకుల వేలం దుర్మార్గమైన చర్య అని అన్నారు. కేంద్రప్రభుత్వం కోల్ బ్లాకుల వేలం నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ తమ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 5న కోల్‌బెల్ట్ జిల్లాల్లోని కలక్టరేట్ల ముట్టడి, 8 నుంచి 13 వరకు జీఎం ఆఫీసుల వద్ద రిలే దీక్షలు, ధర్నా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో యూనియన్ల కార్యకర్తలు, కార్మికవర్గం, ప్రజలు, పార్టీల నాయకులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ నెల 18న హైదరాబాద్‌లో వేలం పాట జరిగే ప్రాంతం వద్ద సింగరేణి పరిరక్షణ కోసం మహాధర్నా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, ఏరియా సెక్రెటరీ వై.రాంగోపాల్, వైస్‌ప్రెసిడెంట్ బి.రామనర్సయ్య, మేకల ఈశ్వరరావు, ఆదర్ల సురేందర్, జీవీ, దుర్గ్యాల సుధాకర్‌లు పాల్గొన్నారు.

## ఐదు పంచాయతీలు అడగాలి

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 3 :*

భద్రాచలం మండలం నుంచి ఆంధ్రాలో కలిపిన ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణాలో కలపాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయున్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అడగాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య అన్నారు. ఆయన బుధవారం స్థానిక సీపీఐ



కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. విభజనచట్టం హామీల అమలు, రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలపై జరిగే ఉమ్మడి చర్చలలో ఖచ్చితంగా ఐదు గ్రామపంచాయతీల అంశాన్ని ప్రస్థావించాల న్నారు. ఐదు గ్రామపంచాయతీలు పోలవరం ముంపు పరిధిలో లేవని అన్నారు. అయినప్పటికీ భద్రాచలం మండలంలోని ఐదు పంచాయతీలను ఏపీలో కలపడం వలన భద్రాచలం అభివృద్ధి కుంటు పడడంతో పాటు, ఖాళీ స్థలం కూడా లేకుండా పోయిందని ఆయన తెలిపారు.

## విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 3 :*



మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. మణుగూరు సీఐ సతీష్‌కుమార్ విద్యార్థులకు సైబర్‌నేరాలతో పాటు డ్రగ్స్, కొత్తగా వచ్చిన క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగ అరెస్ట్

- చోరీసొత్తు స్వాధీనం

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 3 :*

మణుగూరులో చోరీలకు పాల్పడుతున్న దొంగను పట్టుకొని చోరీసొత్తును స్వాధీనం చేసుకున్నట్లు మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి తెలిపారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మణుగూరు మండలం పీవీకాలనీ క్రాస్‌రోడ్డు హనుమాన్ టెంపుల్ వద్ద బుధవారం సీఐ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా మణుగూరు చేపలమార్కెట్ ఏరియాకు చెందిన కుంజా రామకృష్ణ మోటార్ సైకిల్‌పై వస్తూ అనుమానాస్పదంగా కనిపించగా అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు ఖమ్మం టూటౌన్ పరిధిలో ఒక గ్లామర్ మోటార్‌సైకిల్, మణుగూరు చేపలమార్కెట్ ఏరియాలోని ఓ ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న ఐదున్నర తులాల బంగారు ఆభరణాలు, 20తులాల వెండి పట్టీలు, రూ.50వేల నగదును దొంగిలించినట్లు అంగీకరించాడు. నిందితుని నుంచి ఒక మోటారుసైకిల్, ఐదు తులాల బంగారం, రూ.20వేల నగదు, 10తులాల వెండి స్వాధీనం చేసుకొని, కేసు నమోదుచేసి కోర్టుకు తరలించినట్లు తెలిపారు. ఈ కేసును ఛేధించడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై మేడా ప్రసాద్, కానిస్టేబుల్స్ రవి, రామారావు, వీర, షమీమ్, బుచ్చిబాబులను ప్రత్యేకంగా డీఎస్పీ అభినందించారు. మణుగూరు సీఐ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో స్పెషల్ టీమ్‌ను ఏర్పాటుచేసి 5నెలల కాలంలో 11చోరీ కేసులను ఛేధించి రూ.15లక్షల విలువగల బంగారు, వెండి ఆభరణాలను రికవరీ చేసినట్లు, ఈ కేసుల్లోని నిందితులను అరెస్ట్‌చేసి కోర్టుకు తరలించినట్లు ఆయన తెలిపారు.

## ఏజెన్సీప్రాంతంలో ప్రతిరైతుకు రైతుభరోసా అందాలి

- పంటకు గిట్టుబాటుధర ఎక్కువ కల్పించాలి
- మణుగూరు సొసైటీ రైతుల అభిప్రాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 3 :*



మణుగూరు పీఏసీఎస్ ఆధ్వర్యంలో బుధవారం గుట్టమల్లారం గ్రామంలోని రైతువేధికలో రైతుభరోసా పథకంపై సలహాలు, సూచనల కొరకు ప్రత్యేక మహాజనసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని రైతులు తమ అభిప్రాయాలను తెలిపారు. ఏజెన్సీ యాక్ట్ ఉన్న ప్రాంతాలలో గిరిజన, గిరిజనేతర రైతులందరికీ రైతుభరోసా అందాలని అధికారులకు అధికసంఖ్యలో రైతులు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. రైతుభరోసాతో పాటు పంటకు గిట్టుబాటు ధర ఎక్కువ కల్పిస్తే బాగుంటుందన్నారు. ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు. మణుగూరు సొసైటీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి ఎస్డీ కుర్షిద్, వ్యవసాయశాఖ ఏడీఏ తాతారావు, ఏవో రామశివరావు, సొసైటీ ఉపాధ్యక్షులు దొండేటి రామ్మోహనరావు, ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపుడి కోటేశ్వరరావు, రమేష్, సొసైటీ సీఈవో జ్ఞానదాస్, సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కోల్‌బ్లాకుల వేలం అడ్డుకుంటాం

- మణుగూరు ఏరియాలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 3 :*



కేంద్రప్రభుత్వం కోల్‌బ్లాకుల వేలం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మణుగూరు ఏరియాలో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన కార్యక్ర మాన్ని నిర్వహించారు. సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్రప్రభుత్వ వైఖరికి నిరసనగా దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వంపై టీఆర్ఎస్‌పార్టీ అండతో పది సంవత్సరాలపాటు సింగరేణి ప్రైవేటీకరణను వ్యతిరేకించి బొగ్గు గనులను కాపాడుకున్నామన్నారు. ఇప్పుడు కేంద్రప్రభుత్వం బొగ్గు బ్లాకులను వేలం వేస్తూ సింగరేణిని ప్రైవేటుపరం చేయాలని చూస్తుందన్నారు. సింగరేణి ప్రైవేటీకరణను టీబీజీకేఎస్ అడ్డుకుంటుందన్నారు. సింగరేణి బొగ్గు బ్లాకులు సింగరేణికే ఉండాలని ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చే విధానాన్ని కేంద్రప్రభుత్వం మానుకోవాలన్నారు. కేంద్రప్రభుత్వ విధానాన్ని టీబీజీకేఎస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తమ యూనియన్ ఆధ్వర్యంలో దశలవారీ పోరాటాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రకమిటీ ఆదేశాల మేరకు అన్నిగనులు, డిపార్ట్‌మెంట్ల వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపామని, ఈ నిరసన ఆందోళన కార్యక్రమాల్లో భాగంగానే కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందన్నారు. ఈ నెల 6న జీఎం ఆఫీసు ముట్టడిని నిర్వహిస్తున్నట్లు ఏరియాలోని కార్మికవర్గం, అన్నిట్రేడ్ యూనియన్లు కలిసిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు ఇజ్రాయిల్, రమేష్, పవన్‌కుమార్, శ్రీనివాస్, ఇమ్రాన్, ముఖేష్, హరిప్రసాద్, మహేష్, మురళీ కృష్ణ, సుమన్, రామకృష్ణ, వినయ్, రేవన్, రాజేష్, కోటి తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్‌సెంటర్లు ప్రారంభించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 3 :*

మండల కేంద్రంలో ఆధార్ కేంద్రాలు లేక ప్రజలు, విద్యార్థులు ఎన్నోరకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, త్వరగా ఆధార్‌సెంటర్లు ప్రారంభించాలని కోరుతూ బుధవారం సామాజిక కార్యకర్త కర్నె రవి మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. మండలంలో ఉన్న ఒకే ఒక్క ఆధార్‌సెంటర్‌ను 4నెలల నుంచి మూసివేయడం జరిగిందని, దీంతో మండలంలోని ప్రజలు, విద్యార్థులు అశ్వాపురం, పినపాక మండలాల చుట్టూ తిరగలేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ఆధార్‌సెంటర్‌లు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## దోమలమందు స్ప్రే

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 3 :*

మండలంలోని వలస ఆదివాసీ గ్రామాల్లో మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం దోమలమందు స్ప్రే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామాలైన బుడుగుల, బుగ్గ, ఖమ్మంతోగులలో ప్రతిఇంట్లో దోమల మందు స్ప్రేచేసినట్లు వైద్యసిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ లింగ్యానాయక్, హెల్త్ అసిస్టెంట్స్ రాంప్రసాద్, ఉమేష్, సుజాత, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై 6న చలో హైదరాబాద్



ఆళ్ళపల్లి జులై 3 ప్రభాతవార్త:

గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యులు విడదల చేయాలని ఈ నెల 6 న చలో మైదరాబాద్ కమిషనర్ కార్యలయంలో నిరసన ప్రదర్శన నిర్వహించాలని టీపిటీఎఫ్ జిల్లా ఉపాద్యక్షులు జోగరాంబాబు పిలుపునిచ్చారు. బుదవారం మండల పరిదిలోని మర్కోడు ఆశ్రమపాఠశాలలో మండల ఉపాద్యక్షులు వై నాగేశ్వరావు ఆద్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమశాఖ ఉపాద్యాయులు బదిలీలు పదోన్నతులు షెడ్యుల్ విడదల చేయాలని పెండింగ్ సమస్యలను పరిస్కరించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రాష్ట్రకమిటి పిలుపులో భాగంగా ఈ నెల 6న గిరిజన సంక్షేమ కమీషనర్ హైదరాభాదు కార్యలయము నందు నిరసన ప్రదర్శన నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. సుమారు పన్నెండు సంవత్సరాలుగా పదోన్నతులు ఆరు సంవత్సరాలుగా బదిలీలు ప్రత్యక్ష నియమకాలు లేవని2013-14 సంవత్సరములో కన్వవర్ట్ చేయబడిన ఆశ్రపాఠశాలలకు నేటికి మంజూరు చేయలేదని 15 సంవత్సరాలుగా సిఆర్‌టీలు శ్రమ దోపిడీకి గురౌతున్నారని వారన్నారు. వారిని రెగ్యులర్ చేసే అవకాశం ఉన్నపటికి చేయలేదని ప్రభుత్వ పాఠశాల విధ్యాశాఖ తర్వాత ప్రభుత్వ గిరిజన సేక్షేమ శాఖ రేడవ పెద్ద సెక్టారుగా ఉన్నదని పాలకులు చెప్పుకున్నప్పటికిగిరిజన సంక్షేమంపట్ల సవతి ప్రేమను ప్రదర్శించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. కమీషనర్ కార్యలయంలో నిరస ప్రదర్శనకు స్పందిచాలని లేని ఎడల ఆందోళన ఉద్యమాలు చేయవలసి వస్తున్నదని వారన్నారు. ఉపాద్యాయులు అదిక సంఖ్యలో పాల్గోనాలని నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో కొమరం రాంబాబు జి జోగయ్య వసంతరావు రాంబాబు పాల్గోన్నారు

## పాఠశాలలో దోమల నివారణకు స్ప్రేయింగ్



ఆళ్ళపల్లి జులై 3 ప్రభాతవార్త:

మండలకేంద్రంలో వర్షకాలంలో దోమల వలన డెంగ్యూ మలేరియ విషజ్వరాలు రాకుండా ముందస్తుగా దోమల నివారణకు స్ప్రేయింగ్ చేయించాయని డాక్టర్ రేవంత్ అన్నారు. బుదవారం అనంతోగు గ్రామంలో ఆశ్రమపాఠశాల కస్తూర్బా కాచినపల్లి పాఠశాలలో విద్యార్దునులకు వర్షకాలంలో సీజనల్ వ్యాదులు వచ్చేఅవకాశం ఉందని దోమలు ఎక్కవగా ఉండటం వలన డెంగ్యూ మలేరియ టైప్యాడు వంటి వ్యాదులు రాకుండా దోమల మందు స్ప్రేయింగ్ చేయించామని వైద్యదికారులు రేవంత్ అన్నారు. విద్యార్దునులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవలని మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలని నీరు నిల్వఉండేచోట దోమలు ఎక్కు వ్యాప్తి చెందుతాయని వారన్నారు. దోమల మందు స్ప్రేయింగ్ చేయడం వలన లార్వను నాశంనం చేస్తుందని విద్యార్దునులు జాగ్రత్తలు పాటించ'జాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమేష్ శ్రీదర్ పాల్గోన్నారు.

## దళిత ఎమ్మెల్యేపై నిరసనలు తెలపడం సిగ్గుచేటు

నూతనకల్,3జులై,ప్రభాతవార్త:

తుంగతుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు మందుల సామేల్‌పై అగ్రకుల పెత్తందార్ల కుట్రలకు దగాపడి నమ్ముకున్న సొంతపార్టీ వాళ్లే నిరసనలు తెలపడం ధారుణమని, దీన్ని పూర్తిగా ఖడిస్తున్నామని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు నకిరేకంటి మధు మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యేగా మందుల సామేల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన చరిత్ర తుంగతుర్తి గడ్డకు ఉన్నదని అన్నారు. ఎంపి ఎన్నికల్లో సైతం ఆయన చామల కిరణ్ కుమార్‌రెడ్డి గెలుపుకోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. సామేల్‌కు రోజురోజుకు పెరుగుతున్న ఆధరణ చూసి ఓర్వలేకకావాలనే మండలంలో కొంతమంది పెత్తందార్లు, భూస్వాములు, నాయకుల మాయమాటల్లో పడి దళిత ఎమ్మెల్యేపై నిరసన తెలపడం సిగ్గుచేటన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన



కొత్తగూడెం క్రైం, జూలై 3 - ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం త్రీటౌన్ పరిధిలోని మానసవికాస్ పాఠశాలలో, కొత్తగూడెం రైతుబజార్‌లో బుధవారం డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ... డ్రగ్స్ నిర్మూలనకు అందరూ కలిసికట్టుగా ఉద్యమించాలని అన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాలకు ప్రజలు, యువత దూరంగా ఉండాలని చెప్పారు.

## నంబర్‌ప్లేట్లు తప్పనిసరిగా ఉండాలి: డీఎస్పీ



కొత్తగూడెం క్రైం, జూలై 3 - ప్రభాతవార్త:

ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా నంబర్‌ప్లేట్లు కలిగి ఉండాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. బుధవారం కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లో ట్రాఫిక్ ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో నంబర్‌ప్లేట్లు లేని వాహనాలను ఆపి కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్లు వాహనాలు నడపవద్దని, ఎవరైనా మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. తప్పనిసరిగా అందరూ హెల్మెట్ ధరించాలని చెప్పారు.

## విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడానికి డీడీఆర్‌ఎఫ్ బృందం సిద్ధం



కొత్తగూడెం క్రైం, జూలై 3 - ప్రభాతవార్త:

వర్షాకాలంలో జిల్లాలోని నదులు, వాగులు, వంకలు పొంగి విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు జిల్లా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేందుకు జిల్లా పోలీస్‌శాఖ తరపున డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీడీఆర్‌ఎఫ్) సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు



అన్నారు. వర్షాలు ఎక్కువగా పడినప్పుడు గోదావరి నది పరివాహక ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమై అక్కడ నివసించే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం అందితే వెంటనే డీఈఆర్‌ఎఫ్ బృందం అక్కడికి చేరుకొని ఆపదలో ఉన్న వారిని కాపాడే విధంగా ఈ బృందంలోని సభ్యులు పూర్తిగా శిక్షణ పొందాలరని అన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితులు ఉన్నా వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పరితోష్ పంకజ్, ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వార్, ఆర్‌ఐ ఆపరేషన్స్ రవి, అడ్మిన్ ఆర్‌ఐ లాల్‌బాబు, ఎంటీవో సుధాకర్, ఇతర అధికారులు




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి



లక్ష్మీదేవిపల్లి, జూలై 3 - ప్రభాతవార్త:

విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. మండల కేంద్రమైన లక్ష్మీదేవిపల్లిలోని నలంద జూనియర్ కాలేజీలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు చాకచక్యంగా వ్యవహరిస్తూ అప్రమత్తంగా ఉండాలని, ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు అధికమయ్యాయని, ప్రజలు జాగ్రత్తగా ఉంటూ సైబర్ నేరాలను తిప్పి కొట్టాలని ప్రజలకు సూచించారు. మండలంలో సైబర్ నేరాలకు కొంత మంది వ్యక్తులు మోసపోతున్న విషయం తెలిసిందేనని అన్నారు. ప్రజలు మోసాలకు గురికాకుండా ఉండాలని జాగ్రత్తలు వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, జిల్లా సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ జితేందర్, లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి, ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలను నాటడంతో పాటు పరిరక్షించాలి

### - వనమహోత్సవంలో ఎమ్మెల్యే కూనంనేని



లక్ష్మీదేవిపల్లి, జూలై 3 - ప్రభాతవార్త:

భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, ఆధునిక పోకడలతో వాతావరణాన్ని కలుషితం చేస్తే భావితరాలు క్షమించబోవని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని



సాంబశివరావు అన్నారు. మండల పరిధిలోని కార్తీకవనంలో 75వ వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వాతావరణం కలుషితం కావడం వల్ల ఉపద్రవాలు సంభవిస్తున్నాయని, అకాల వర్షాలు, సునామీలు, అధిక ఎండలు లాంటివి వాతావరణం కలుషితమవడం వల్లనేనని అన్నారు. అడవులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, పోడు వ్యవసాయంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని అన్నారు. ప్రజలు కొతనత పోడు వ్యవసాయం వైపు వెళ్లవద్దని సూచించారు. అనంతరం కార్తీక వనంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, డీఎఫ్‌వో కిష్టాగౌడ్, కోటేశ్వరరావు, సురేష్, ఎఫ్‌ఆర్‌వో ఉమ, సురేష్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరలో బైపాస్‌రోడ్డు పనులు పునఃప్రారంభం

- వేగవంతంగా పనులు పూర్తయ్యేలా చర్యలు చేపడతాం
- జంట పట్టణాల ట్రాఫిక్ సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం, జూలై 3 - (ప్రభాతవార్త): నిలిచిపోయిన పాల్వంచ - కొత్తగూడెం బైపాస్‌రోడ్డు పనులను ప్రారంభించి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తెస్తానని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని ప్యూన్‌బస్తీ, పాత కొత్తగూడెం శివారులోని ప్రతిపాదిత బైపాస్ రోడ్డు నిర్మాణ ప్రాంతాలను రోడ్లు, భవనాలు, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి బుధవారం కూనంనేని సందర్శించి పరిశీలించారు. జంట పట్టణాల ట్రాఫిక్ సమస్యను గుర్తించి అప్పటి ప్రభుత్వంతో కొట్లాడి బైపాస్‌రోడ్డును ప్రతిపాదించి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, పనులు పూర్తి అవుతున్న తరుణంలో ఆ తర్వాత అధికారం చేపట్టిన పార్టీ ప్రజా ప్రతినిధి మోకాలడ్డటంతో పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని అన్నారు. నిలిచిపోయిన పనులు మళ్లీ ప్రారంభించి వేగవంతంగా పనులు పూర్తయ్యేలా చొరవ తీసుకుంటామన్నారు. బైపాస్‌రోడ్డు పూర్తి అయితే ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, నాయకులు వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్‌రావు, భూక్యా శ్రీను, కూనంనేని భరత్, జలీల్ ఉన్నారు.

## ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దగ్ధం



కొత్తగూడెం, జూలై 3 - (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు బ్లాక్‌లను సింగరేణికే అప్పగించాలని, బొగ్గుబ్లాక్‌ల ప్రైవేటీకరణను వెంటనే ఆపివేయాలని టీబీజీకేఎస్, బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం హెడ్డాఫీస్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం, గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాస్, బూర్గుల రవి, విజయ్, శ్రీనివాస్, సూర్యనారాయణ, సూరజ్, జైపాల్, శివ, అరుణ్, అశోక్, వెంకటేశ్వర్లు, మొయినుద్దీన్, శ్రీనివాస్ , మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, దామోదర్, కొట్టి వెంకటేశ్వర్లు, అనుదీప్, అన్వర్‌పాషా, గౌస్, ఖాజా, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఎస్సై ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి

కార్పొరేషన్, జూలై 3, ప్రభాతవార్త: అశ్వారావుపేట పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న దళిత ఎస్సై రాములు శ్రీనివాస్ ఆత్మహత్యయత్నానికి కారకులు అయినా వారిపై చర్యలు తీసుకోవాలని నగర మాల మహనాడు వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విధుల్లో ప్రజాదరణ పొందుతున్న ఒక ఎస్సై కక్ష్యసాధింపు చర్య బాధాకర విషయం అన్నారు. ఒక ఎస్సై తన బాధ్యతలని సక్రమంగా నిర్వహించకుండా మానసిక ఒత్తిళ్లకు గురిచేసిన అశ్వారావుపేట పోలీస్ ఉన్నతాధికారులపై నలుగురు కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వైస్‌ప్రెసిడెంట్ కుమ్మరి వీరబాబు, ఖమ్మం నగర వైస్ ప్రెసిడెంట్ తలారి రాధాకృష్ణ,నగర ప్రధాన కార్యదర్శి కొప్పుల నరసింహారావు, కొట్టె నరేందర్, ఫిరంగి నరసింహారావు, ఫిరంగి శ్రీను, ఫిరంగి మంగయ్య కాశినుల భవాని తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి



జూలూరుపాడు, జూలై 3 - (ప్రభాతవార్త): దేశవ్యాప్తంగా గురువారం జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు యశ్వంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంశీ మాట్లాడుతూ... జూలై 4వ తేదీన దేశవ్యాప్తంగా బంద్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ రద్దు చేయాలని, నీట్ 2024 తిరిగి నిర్వహించాలని, మెడికల్ సీట్ల భర్తీ ప్రవేశాలకు రాష్ట్రాలకు వదిలేయాలని, రాష్ట్రంలో పాఠశాలల మూసివేతని ఆపాలని కోరారు.

## భూ బాధితులకు అండగా కాంగ్రెస్ పార్టీ



కొత్తగూడెం, జూలై 3 - (ప్రభాతవార్త): భూ బాధితులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉందని టీపీసీసీ మెంబర్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరి అన్నారు. జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గొలుసు కనకమ్మ కుమారుడు 1984లో ప్లాట్లు చేయించారని, వాటిని మధ్యతరగతి కుటుంబంలో నుంచి ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు 700 మంది కుటుంబాలు కొనుగోలు చేశారని అన్నారు. 2012 సంవత్సరంలో బదావత్ సీతారాములు తప్పుడు కాగితాలు సృష్టించి కొనుగోలు దారులను అందరినీ బెదిరించి బ్లాక్ మెయిల్ చేసి 1/70ని అడ్డుపెట్టుకొని కోర్టులో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి కోర్టును తప్పుదారి పట్టించి ఎంతోమంది అమాయకులను బ్లాక్‌మెయిల్ చేసి వారి ఆత్మహత్యకు కారకుడయ్యాడని అన్నారు. ప్రధానంగా సీతారాములు, అతని చిన్నపాటి రౌడీలను పెట్టుకొని మోసం చేస్తున్నారని, బాధితులకు కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని, అన్ని రకాలుగా కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రభుత్వం వారికి పూర్తి మద్దతుగా ఉంటుందని, ఎవరికైనా ఇలాంటి ఇబ్బందులు కలిగితే తమను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో గద్దం రాజశేఖర్, మహ్మద్ దావూద్, మహ్మద్ ఉస్మాన్ అలీ పాల్గొన్నారు.

## నల్లచట్టాలను రద్దు చేయాలని రిలే నిరాహారదీక్షలు



ఖమ్మం లీగల్, జూలై 3, ప్రభాతవార్త: అమల్లోకి వచ్చిన నూతన నల్ల చట్టాలను రద్దు చేయాలని పలు న్యాయవాద సంఘాల నాయకులు డిమాండ్ చేస్తూ బుధవారం ఖమ్మం కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిలే నిరహార దీక్షలను న్యాయవాదులు చేపట్టారు. నూతన నల్లచట్టాలు ప్రజలు, న్యాయవాదులకు వ్యతిరేకంగా ఉన్నాయని, ఈ చట్టాల రద్దు చేయాలని బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ కోరారు. చింతనిప్పు వెంకట్, పి.అమర్‌చంద్, బిచ్చాల తిరుమలరావు, గొల్లపూడి రామారావు, పొట్లపల్లి విప్లవ్‌కుమార్, పిడతల రాంమూర్తి, వీరు రిలే నిరహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో షేక్ లతీఫ్, ఒరుగంటి శేషగిరిరావు, ఏదునూతల శ్రీనివాసరావు, మందడపు శ్రీనివాసరావు, మేకల సుగుణారావు, ఆర్.పావెల్, ఆకుల శేఖర్‌బాబు, కొత్త వెంకటేశ్వరరావు, మీసాల వెంకటేశ్వర్లు, వి.లక్ష్మినారాణ,తన్నీరు పాపయ్య, సోడె దర్మేంద్ర, వల్లాల శ్రీను, బాను వివిధ లీగల్ సెల్ న్యాయవాదుల సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం దీక్షలో ఉన్న న్యాయవాదులకు సీనియర్ న్యాయవాది కెపి సత్యనారాయణ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చండ్రుగొండ

# పదవీ విరమణ అనంతరం కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలి:కొత్వాల



పాల్వంచ, జూలై 3 - (ప్రభాతవార్త): కార్మిక నాయకులు తమ పదవీ విరమణ అనంతరం కూడా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, శ్రమశక్తి అవార్డు గ్రహీత, పాల్వంచ మండలం పరిధి జగన్నాథపురంలో పెద్దమ్మతల్లి ఫంక్షన్ హాల్‌లో బుధవారం సుధీర్ సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తనయ్య, కొండం వెంకన్న, సాదం రామకృష్ణ, మేదరమెట్ల వెంకటేశ్వర్లు, కాల్వ భాస్కర్‌రావు, వై.వెంకటేశ్వర్లు, వజ్జల రాము, గండు భరత్, శ్యాం, బానోత్ బాలాజీ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్స్, పీఈటీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పాల్వంచ టౌన్, జూలై 3 - (ప్రభాతవార్త): పాల్వంచలోని మైనార్టీ గురుకుల బాలికల కళాశాలలో ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్స్, పీఈటీ పోస్టులకు అరుర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బిషాషా ఒక ప్రకటనలో తెలిపారు. స్టాఫ్ నర్సు పోస్టుకు బీఎస్సీ నర్సింగ్ లేదా జీఎన్ఎం, పీఈటీ పోస్టుకు బీపీఈడీ, ఎంపీఈడీ విద్యార్హత కలిగి ఉండి కనీసం మూడు సంవత్సరాల అనుభవం కలిగిన వారు అర్హులని అన్నారు. దరఖాస్తులు తమ వెంట బయోడేటాతో పాటు విద్యార్హత నకలు, అనుభవం సర్టిఫికెట్ నకలు ఆధార్ కార్డు తీసుకొని రావాలని, ఈ నెల 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు తమ కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కోసం 8919403948, 9581786989 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## కూనంనేని సమక్షంలో సీపీఐలో చేరికలు



పాల్వంచ, జూలై 3 - (ప్రభాతవార్త): పాలకోయతండా బస్తీకి చెందిన వంద కుటుంబాలు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమక్షంలో సీపీఐ పార్టీలో చేరారు. సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా వారికి పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని అందించారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ.... నియోజకవర్గంలో సీపీఐకి జనాదరణ పెరుగుతోందని, ప్రజలకు అనునిత్యం అందిస్తున్న ఫలితంగానే సీపీఐని ప్రజలు ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ విస్తరణ, ప్రజా సమస్యల పరిష్కారమే అంతిమ లక్ష్యంగా పార్టీ శ్రేణులు స్థానిక సంస్థల ప్రజా ప్రతి నిధులు, నూతనంగా పార్టీలో చేరుతున్న నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోనూనావత్‌వెంకట్, వీరస్వామి, చంటి, సేవాలాల్, శ్రీరాం, సుశీల, నరసింహా, ముత్యాల విశ్వ నాథం, అడుసుమిల్లి సాయిబాబు, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, గెద్దాడు నగేష్, రత్నకుమారి, భూక్యా శ్రీనివాస్, సంపూర్ణ, రమేష్‌లు పాల్గొన్నారు.

# పత్తి చేలల్లో అంతర్ సేద్యంతో కలుపు నివారణ చర్యలు

## మండల వ్యవసాయాధికారి



కారేపల్లి, జూలై 3, ప్రభాతవార్త :

పత్తి సాగు చేసిన రైతులు అంతర సేద్యం అనుసరించినట్లయితే కలుపు నివారణ సాధ్యపడుతుందని మండల వ్యవసాయ అధికారి ఏ ఉమామహేశ్వర్‌రెడ్డి అన్నారు. సింగరేణి మండలంలో బుధవారం రైతులు సాగు చేస్తున్న పలు పత్తి చేలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.... సింగరేణి మండలంలో సుమారు 18వేల ఎకరాలలో పత్తి పంట సాగు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పత్తి పంట 25 నుంచి 30 రోజుల దశలో ఉన్నదని తప్పనిసరిగా రైతులు కలుపు నివారణ చర్యలను చేపట్టాలన్నారు. దీని కొరకు పత్తి సాళ్ళ మధ్యలో అంతర సేద్యం చేనిసట్లయితే చాలా వరకు కలుపు నివారణ చేయవచ్చునని తెలిపారు. అదే విదంగా బోధల ద్వారా సాగు చేస్తున్న రైతులు అంతర సేద్యం చేయటానికి వీలు లేని రైతులు అందుబాటులో ఉన్న కలుపు మందులు అయిన ప్రోప క్విజపాస్ 10శాతం మందును, పైరితయోబాక్ సోడియం మందును ఎకరాకు 250 మిల్లీ లీటర్లు చొప్పున 200లీటర్ల కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు. కలుపు మందు పిచికారి చేసేటప్పుడు నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు ఎకరాకు 30కేజీల యూరియా, 15కేజీల పోటాష్ ఎరువులను మొక్కకి మొదలుకు కొంచెం దూరంలో వేసి బోదెతోలినట్లయితే మొక్కలు ఎరువులను సమర్ధవంతంగా వినియోగించుకుంటాయన్నారు. నీరు నిలిస్తే పత్తి చేలల్లో నీరు నిలిస్తే మొక్కల ఎదుగుదల దెబ్బ తింటుందని తేమ అధికంగా ఉండడం వల్ల ఎండు తెగులు సోకే ప్రమాదం ఉన్నదన్నారు. నెలలోని శిలీంద్రం పత్తి మొక్క వేర్లను ఆశించడం వల్ల ఎండు తెగులు వస్తుందని, దీనిని రైతులు తొలి దశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఎండు తెగులు ఆశించిన మొక్కలను గుర్తించి లీటరు నీటికి 3గ్రామాఉల కాపర్ ఆక్సీక్లోరైడ్ కలిపిన ద్రావణాన్ని స్ప్రేయర్ నాజిల్ తీసి మొదళ్ళలో పోయాలి. తెగుళ్ళ నివారణకు ప్రస్తుతం పత్తి పైరును రసం పీల్చే పచ్చదోమ, పేనుబంక, తామర పురుగులు ఆశిరస్తున్నాయి. వీటి నివారణకు మోనోక్రొటోపాస్ పత్తి యొక్క కాండపై మధ్య భాగంలో 2అంగుళాలు పొడవున ఒకవైపు మాత్రమే పూయాలని, దీనినే కాండానికి బొట్టుపెట్టే పద్ధతిగా వ్యవహరిస్తారు. బొట్టు పెట్టడానికి చిన్న బ్రష్ ఉందన్నారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఈ సీజన్‌లో వర్షాలు సకాలంలో పడడంతో పత్తి చేలు ఆశాజనకంగా ఉన్నాయన్నారు. అయితే గత వారం కిందట ముసురు కురవడం వల్ల పంటకు తెగుళళ ఆశించే ప్రమాదం ఉన్నది. ఈ సమయంలో రైతులు అప్రమత్తంగా ఉంటూ వ్యవసాయాది కారుల సలహాలు, సూచనలు పాటించానల్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## బాధితునికి గౌసుద్దీన్ ఆర్థిక సాయం



కారేపలి, జూలై 3, ప్రభాతవార్త :

కారేపల్లి మండల కేంద్రానికి చెందిన ఇంటర్ 2వ సంవత్సరంన చదువుతున్న రామగిరి సంపత్ అనే విద్యార్ది ఇటీవల లారీ యాక్సిడెంట్‌లో తీవ్ర గాయాలై ప్రాణాలతో పోరాడుతూ.... ఖమ్మంలోని మమత ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు ఎస్‌కె గౌసుద్దీన్ సంపత్ ది నిరుపేద కుటుంబం కావడంతో బుధవారం ఖమ్మం మమత ఆస్పత్రికి వెళ్ళి బాధితుడిని పరామర్శించి వైద్య ఖర్చుల కోసం రూ. 10వేలు నగదును సాయంగా అందజేశారు. ఈ సందర్బంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ..... బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి సంపత్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీ (బాసర) ప్రవేశాల్లో మోడల్ స్కూల్ ప్రభంజనం



కారేపల్లి, జూలై 3, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన కారేపల్లిలో ఆదర్శ పాఠశాలకు చెందిన 8మంది విద్యార్థులు త్రిబుల్ ఐటీ బాసర ప్రవేశాలు పొంది ప్రబంజనం సృష్టించారు. త్రిబుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులను ఆ పాఠశాల ప్రిన్సిపల్ అక్తర్ అభినందించి, సంతోషాన్ని వ్యక్త పరిచారు. బుధవారం ప్రకటించిన త్రిబుల్ ఐటీ (బాసర) ప్రవేశాల్లో కారేపల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన 8మంది విద్యార్థిని విద్యార్థులు సీట్లు సాధించారు. త్రిబుల్ ఐటీలో ప్రవేశం పొందిన వారిలో 5గురు అమ్మాయిలు (సుప్రజ, సృజన, స్టెల్లా, రక్షిత, పూజిత) 3గురు అబ్బాయిలు (స్వాధిక్, నీరజ్‌కుమార్, నందకిషోర్)లు కలరు. ఈ సందర్బంగా ప్రిన్సిపల్ అక్తర్ మాట్లాడుతూ.... గత సంవత్సరం కంటే ఈ సారి అత్యధికంగా బాసర త్రిబుల్ ఐటీలో మా విద్యార్థులు సీట్లు సాదించారని, ఉపాధ్యాయుల కృషి విద్యార్థుల పట్టుదలే అత్యుత్తమ ఫలితాలు సాదించగలిగామని అన్నారు. ఉత్తమ విద్యా బోధనలో మా ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని, ప్రత్యేక క్రమశిక్షణతో విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దటమే మా పాఠశాల లక్ష్యమన్నారు. ఈ సందర్బంగా విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు.

## నేడు వెదజల్లే పద్దతిలో వరిసాగుపై రైతులకు శిక్షణ

కామేపల్లి, జూలై 3 ప్రభాతవార్త:

వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేస్తున్న రైతులకు కామేపల్లి రైతు వేదికలో కేవీకే శాస్త్రవేత్త రవికుమార్‌చే గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి భూక్యా తారాదేవి, స్దానిక ఏఈవో బి.శ్రీకన్య బుధవారం తెలిపారు. కరివేద వరి సాగులో కలుపు సమస్య ఎక్కువగా ఉంటుందని కాబట్టి రైతులు నేరుగా శాస్త్రవేత్తతో మాట్లాడి కలుపు నివారణ, కీటక నివారణ చేసి ఎక్కువ దిగుబడి ఏలా పొందాలనే అంశాలతో పాటు వానాకాలంలో సాగు చేస్తున్న ఇతర పంటల సాగుపైన కూడా సందేహాలకు సమాధానం పొందవచ్చునన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## దమ్మపేట ఆర్‌ఐని సస్పెండ్ చేసిన కలెక్టర్

దమ్మపేట ఏజెన్సీ, జూలై 3,ప్రభాతవార్త:

మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తికి నివాస సర్టిఫికెట్ ఇచ్చేందుకు ఆర్ఐ డబ్బులు తీసుకున్నాడని సమాచారం తెలిసి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం సస్పెండ్ చేశారు. వివరాల ప్రకారం . ... దమ్మపేట మండలం, నాగుపల్లి గ్రామానికి చెందిన బండి లక్ష్మీనారాయణరెడ్డి తండ్రి పిచ్చిరెడ్డి తన కుటుంబ సభ్యుల కోసం నివాస సర్టిఫికెట్‌కు దరఖాస్తు చేసుకోగా అట్టి సర్టిఫికెట్ ఇచ్చేందుకు ఆర్ఐ జబ్బా ఎర్రయ్య, రూ. 10 లంచం అడగడంతో ఫోన్ పే ద్వారా రూ. 10 వేలు చెల్లించానని జిల్లా కలెక్టర్‌కు లక్ష్మీనారాయణరెడ్డి ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దమ్మపేట తహసీల్దార్ నరేష్ ప్రాథమిక విచాం ణ చేపట్టగా విచారణలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ఎర్రయ్య లంచం తీసకున్నట్లు రుజువు కావడంంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆర్ఐ ఎర్రయ్యను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

## గోర్ బంజారా సాంప్రదాయ పండుగలకు ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించి నిధులు కేటాయించాలి



ఖమ్మం కల్చరల్, జులై 3, ప్రభాతవార్త:

గోరు బజారా జనాభా గణనీయంగా తెలంగాణ రాష్ట్రంలో ఉందని మా గిరిజన సాంప్రదాయ పండుగలు అయిన సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మదినం, సీతల్లాపండుగ, తీజ్ పంగులను ఘనంగా నిర్వహించకు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గిరిజన తండాకు ఒక లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వ నిధులను మంజూరు చేసి, అట్టి పర్వదినములో ప్రభుత్వ సెలవును కూడా ప్రకటించగలరని హైద్రాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి ప్రతినిధిగా హాజరైన ఎస్సీ,ఎస్టీ, బీసి మైనార్టీస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీకి, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, జాతీయ ఎస్టీ కమీషన్ మెంబర్ జధోడ్, హుస్సెన్ నాయక్‌లకు గోర్‌బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు భూక్య శోభన్ నాయక్ వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి.లచ్చునాయక్, ట్రెజరర్ ధరావత్ రాములు, ఉపాధ్యక్షులు బి.కోటేశ్వరరావు, కార్యదర్శిలు ఎన్.శ్రీనివాస్, బి.కిరణ్‌సింగ్, సలహాదారులు ఎం.కేవల్‌బాబు, జిల్లాల అధ్యక్షులు ఎం.బాలుసింగ్, బి.దేవులా, డి.సైదులు, జిల్లాల నాయకులు కె.రాములు, బి.బాలాజీ, బి.దేవందర్, టి.రవీందర్, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి జీపీ కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి...




కారేపల్లి, జూలై 3, ప్రభాతవార్త :

గ్రామ పంచాయితీ కార్మికులకు జిల్లాలో గత 6నెలలకు పైగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఐఎఫ్టీయు తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 5న ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయం ముందు జరుగు ధర్నాని జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిలనఆల కార్యదర్వి పగిడి కత్తుల రాందాస్ పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం కారేపల్లి మండలంలోని టేకులగూడెం, పోలంపల్లి, భాగ్యనగర్‌తండా తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి పగడిడికత్తుల రామదాస్, ఐఎఫ్టీయు జిల్లా నాయకులు కె శ్రీనివాస్‌లు మాట్లాడుతూ.... గ్రామ పంచాయితీ వర్కర్స్‌కు పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని 2 నెల 5న ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయం ముందు పెద్దఎత్తున ధర్నా చేయాలని నిర్ణయించారు. ఈ ధర్నాలో గ్రామ పంచాయితీ కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ధర్నాని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం జీపీ కార్మికుల పలు డిమాండ్లతో ఆ కాఇర్మకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం డివిజన్ నాయకులు హరిచంద్, తెలంగాణ ప్రగతి శీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ నాయకులు జోగనాగేశ్వరరావు, హరిదాస్, కేళోత్ భద్రు, ఈసం మనోజ్, భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు బ్లాక్‌ల వేలం ఆపాలి పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



సత్తుపల్లి, జూలై 03, ప్రభాతవార్త:

కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం బొగ్గు బ్లాక్‌లను వేలం వేయడానికి ప్రయత్నిస్తుందని, అట్టి వర్గాను వెంటనే ఆపాలని అట్టి బొగ్గు బ్లాక్‌లను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని సింగరేణికి అప్పగించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సీపీఐ నేతలు వినతిపత్రం అందజేశారు. బురువారం సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమానికి వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సీపీఐ జిల్లా నాయకుడు దండు ఆదినాయణ ఆధ్వర్యంలో వినతిప త్రం అందజేయడం జరిగింది. నియోజకవర్గంలోని సత్తుపల్లి పట్టణంతో పాటు వేంసూరు, పెనబల్లి, కల్లూరు, తల్లాడ మండల కేంద్రాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిప్రతంలో కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులు గత 9 నెలలుగా బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని, బిల్లులు వెంటనే చెల్లించాలని, అలాగే వారికి ఇచ్చే వేతనం రూ. 10 వేలు పెంచాలని వినతిపత్రంలో దండుఆదినారాయణ కోరారు. మంత్రి పొంగులేటి స్పందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలు ప రిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సత్తుపల్లి మండల కార్యదర్శి తడికమల్ల యోబు, వేంసూరు కార్యదర్శి లాల్ మహ్మద్, షేక్. రంజాన్‌బీ, ఆపార్టీ నాయకులు బి. నాగ వెంకటేశ్వరావు, శివ నాగమణి, హమీద్, అజయ్ పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో మూడు పాడి గేదెలు మృతి



కామేపల్లి, జూలై 3 ప్రభాతవార్త:

విద్యుత్ ఘాతంతో 3 పాడి గేదెలు మృతి చెంది సుమారు రూ.2లక్షల మేర నష్టం వాటిల్లిన సంఘటన కామేపల్లి మండలం కొత్తలింగాల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు....బాధిత రైతు కథనం మేరకు ఇలా ఉన్నాయి..... నేలమట్ల గోపాలరావుకు చెందిన 3పాడి గేదెలు మేతమేస్తూ ట్రాన్స్‌ఫార్మర్ స్టే వైర్‌కు తగలడంతో విద్యుత్ ప్రసారం కావడంతో చేలోనే అక్కడికక్కడే మృతి చెందాయి.దీంతో రూ.2 లక్షల మేర నష్టం వాటిల్లింది. ప్రభుత్వం,విద్యుత్ శాఖ అధికారులు నష్టపరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని బాధిత రైతు గోపాలరావు కోరుతున్నారు.

## కోటిరెడ్డి మృతి తీరని లోటు

కామేపల్లి, జూలై 3 ప్రభాతవార్త:

యూత్ కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి కోటిరెడ్డి మృతి తీరని లోటు అని టీపీసీసీ జనరల్ సెక్రటరీ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు.కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి కోటిరెడ్డి దశదినకర్మలో గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు బుధవారం పాల్గొని కోటిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య,గుగులోత్ గబ్బు నాయక్, గట్టి కొప్పుల నారాయణరెడ్డి, రామనాథం, దామోదర్‌రెడ్డి, వట్టి శ్రీనివాస్‌రెడ్డి, సాంబశివరావు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటికి ఎంపికైన కల్లూరు విద్యార్థి

కల్లూరు, జూలై 03, ప్రభాతవార్త



కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి కంచ భవిష్ పదవ తరగతిలో 9.8 జిపిఏ సాధించి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతిష్ఠాత్మకమైన బాసర ట్రిబుల్ ఐటిలో సీటు సాధించాడు. పేద కుటుంబానికి చెందిన కంచ భవిష్యత్ ట్రిబుల్ ఐటిలో సీటు సాధించడం పట్ల తోపుడు బండి ఫౌండేషన్ సాధిక్ అలితో పాటు ప్రధానోపాధ్యాయులు నివేదిత, పట్టణ ప్రముఖులు, ఎంపిపి బీరవల్లి రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని అభినందించారు.

## ఇంట్లో విద్యుత్ సౌకర్యం లేకపోయినా

### సెల్‌ఫోన్ లైటింగ్‌తో చదివి ట్రిబుల్ ఐటిలో సీటు సాధించిన కోటేశ్వరి



మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన ఓ నిరుపేద విద్యార్థిని బాసరలో ట్రిబుల్ ఐటికి ఎంపికైంది. బిల్లుపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో కొలిపాక కోటేశ్వరి 9.7 జిపిఏ సాధించి, బాసర ట్రిబుల్ ఐటిలో సీటు సాధించింది. ఒకమాటలో చెప్పాలంటే కోటేశ్వరి పేదరికాన్ని జయించింది. కోటేశ్వరి ఇంట్లో విద్యుత్ సౌకర్యం లేకపోగా తండ్రి మద్యానికి బానిసై రాత్రి సమయాల్లో సెల్‌ఫోన్‌లో పాటలు పెట్టుకుని మద్యం మత్తులో డ్యాన్స్‌లు చేస్తూ అలసట చెంది నిద్ర పోగా కోటేశ్వరి సెల్ లైటింగ్ ద్వారా చదువుకుని ప్రభుత్వ పాఠశాలలో 9.7 మార్కులు తెచ్చుకోవడంతో బిల్లుపాడు గ్రామానికి గుర్తింపు తీసుకువచ్చింది. తల్లి రోజు కూలీకి వెళుతుండగా తండ్రి మాత్రం నాయిబ్రాహ్మణ వృత్తి చేసుకుంటూ మద్యానికి బానిస కావడంతో కోటేశ్వరి చదువులో రాణించడం వలన పాఠశాల ఉపాధ్యాయులు సహకరించారు. ఈ సందర్భంగా ట్రిబుల్ ఐటిలో సీటు సాధించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, యువజన సంఘాల నాయకులు కోటేశ్వరిని అభినందించారు.

## వ్యవసాయ పద్ధతులపై పరిశోధనలో పీహెచ్‌డి అందుకున్న షేక్ అజిత్

తల్లాడ, జూలై 03, ప్రభాతవార్త



స్వాతంత్ర్యానికి ముందు, స్వాతంత్ర్యం అనంతరం వ్యవసాయ పద్ధతులు, అభివృద్ధి అనే అంశంపై మండల పరిధిలోని మల్లారంకు చెందిన షేక్ అజిత్ పిహెచ్‌డి అందుకున్నారు. అజిత్ ప్రస్తుతం కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. 2019 నుంచి 2023 వరకు జార్ఖండ్‌లోని రాధా గోవింద్ విశ్వ విద్యాలయంలో పరిశోధనలు చేసిన ఆయన డాక్టరేట్ అందుకున్నారు. వ్యవసాయ పద్ధతులపై డాక్టర్ విజానందం చౌదరి పర్యవేక్షణలో డిగ్రీ కళాశాలలో చరిత్ర అధ్యాపకులుగా విధులు నిర్వర్తిస్తున్న అజిత్ డాక్టరేట్ అందుకోవడం పట్ల గ్రామస్తులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

## మంత్రి సురేఖను కలిసిన రాయల రాము



తల్లాడ, జూలై 03, ప్రభాతవార్త

సత్తుపల్లిలో బుధవారం వనమహోత్సవ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి కొండా సురేఖను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత రాయల రాము జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయితో పాటుగా వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## సమాజం బాగుండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి - అటవీశాఖా మంత్రి కొండా సురేఖ



పెనుబల్లి, జూలై 03, ప్రభాతవార్త

సమాజం బాగుండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని పచ్చదనం వలన సమాజం బాగుంటుందని అటవీశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం మండల పరిధిలోని లంకపల్లి పంచాయితీలోని గొల్లగూడెం అటవీ పరిధిలో జరిగిన వన మహోత్సవం కార్యక్రమంలో రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఇప్పటికే వాతావరణం కాలుష్యం అవుతుందని మంత్రి అన్నారు. రెవెన్యూ పెంపకం ద్వారా పచ్చదనం పెరిగి ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటి చేతులు దులుపుకోవద్దని వాటిని పెంచేందుకు శ్రద్ధ వహించాలని వాటి సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. అటవీ ప్రాంతంలోని ప్లాంటేషన్‌ను మంత్రులు, ఎమ్మెల్యే పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ ప్రత్యేక కార్యదర్శి నదీమ్ మహమ్మద్, సిపి సునీల్ దత్, సిపిఎఫ్ బీమా నాయక్, డిఎఫ్ఓ విక్రమ్ సిద్దార్ద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్, మువ్వా విజయబాబు, అదనపు కలెక్టర్ మధుసూధన్, తహశీల్దార్ ప్రతాప్,ఎంపిడిఓ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనం అందేలా తగిన చర్యలు తీసుకోవాలి



కల్లూరు, జూలై 03, ప్రభాతవార్త

ఆసుపత్రి కార్మికులకు కనీస వేతనం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని ఏఐటియూసి రాష్ట్ర నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు డిమాండ్ చేశారు. తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని డిఎంఈ కార్యాలయం ముందు కనీస వేతనం చట్టం అమలుచేయాలని బుధవారం కల్లూరు నుండి ఆసుపత్రి కార్మికులు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా నాయకులు మాటాడుతూ జీవో నెంబర్ 60 ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ. 15 వేలు ఇవ్వాలని, జీఓ నెం. 21 అమలుచేయాలని కాంట్రాక్టర్ల అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దామాల దయాకర్‌రావు, రమాదేవి, మేరీ, నాగమణి పాల్గొన్నారు.

## గుండాలలో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం



*గుండాల, ప్రభాతవార్త:*
గుండాల మండల పర్యటనలో బాగంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పలువురిని పరామర్శించారు. బుధవారం గుండాల మండల పీఎస్ఆర్–పీవీఆర్ యువసేన మండల కో–ఆర్డినేటర్ ఎస్కే.ఖదీర్ తల్లి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు వైద్యశాలలో చికిత్స పొంది వచ్చిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే స్వయంగా ఆయన నివాసానికి వెళ్లి ఖదీర్ తల్లిని స్వయంగా పరామర్శించి ఆరోగ్య బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మండలంలోని ఆర్ఎమ్‌పి వైద్యుడు ఎం.సత్యం కంటి చికిత్స చేయించుకున్న విషయాన్ని తెలుసుకుని ఎమ్మెల్యే స్వయంగా ఆయనను పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు కొడెం ముత్యమాచారి, సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య, ఎంపీటీసీ కె.కృష్ణారావు, మండల యువజన నాయకులు దార అశోక్, ముత్తాపురం మాజీ సర్పంచ్ పూనెం సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ మోకాళ్ల శంకర్, సీనియర్ నాయకులు మోకాళ్ల బుచ్చయ్య, ఇస్రార్, పల్లపు రాజేశ్; బొంగు చంద్రశేఖర్, సోషల్ మీడియా ఇంఛార్జీ మండలోజు కిరణ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు భరోసాను పది ఎకరాలకు పరిమితం చేయాలి...

## కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలి...



*కామేపల్లి, జూలై 3 ప్రభాతవార్త:*
రైతు భరోసా పథకంపై కామేపల్లి మండలం కొండాయిగూడెం సహకార సంఘం ఆధ్వర్యంలో కొమ్మినేపల్లి రైతు వేదికలో సొసైటీ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు అధ్యక్షతన బుధవారం ప్రత్యేక మహాజన సభ నిర్వహించి రైతుల నుంచి సంబంధిత అధికారులు అభిప్రాయాలను సేకరించారు.సభలో హన్మకొండ డీసీవో నీరజ మాట్లాడుతూ.... రైతు భరోసాను రైతులకు ఏ మేరకు ఇస్తే బాగుంటుందో సూచనలు చేయాలని కోరారు.రైతుల అభిప్రాయాలే ప్రామాణికంగా రైతు భరోసా అమలు చేస్తారన్నారు.ఏలాంటి నిబంధనలు విధించకుండా సాగు చేసిన భూమి మొత్తానికి రైతు భరోసా ఇవ్వాలని రైతులు కోరారు.సన్న, చిన్న కారు రైతులు సైతం తమ వ్యక్తి గత అవసరాల కోసం ఐటీ చెల్లిస్తున్నారని ఐటీ ప్రాతిపదికన పెడితే చిన్న రైతులు సైతం రైతు భరోసాకు అనర్హులయ్యే అవకాశముందన్నారు.10 ఎకరాలకు పరిమితం చేయాలని కొందరు రైతులు అభిప్రాయంను వ్యక్తం చేయగా ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రభుత్వ ఫించన్ పొందేవారు, గౌరవ వేతనం పొందే వారికి రైతు భరోసా అమలు చేయొద్దని మరికొందరు కోరారు.కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇచ్చేలా చూడాలని పలువురు కోరారు.ఈ మహాజన సభలో అసిస్టెంట్ రిజిష్టర్ శ్రీదేవి, ఆడిటర్ కళ్యాణి, శంకర్, ఖమ్మం డివిజన్ ఏడీఏఅజ్మీర శ్రీనివాసరావు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఏవో భూక్యా తారాదేవి, ఏఈవో షేక్ మున్నీ, కొండాయిగూడెం ఆయకట్టు మాజీ చైర్మన్ యలమద్ది అప్పారావు, డైరెక్టర్లు దేవేందర్, వీరభద్రరావు, విఠల్‌రావు, మహేష్, మల్లేష్, సీఈవో దొడ్డ ముత్తయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## డ్రాగన్ ఫ్రూట్ పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారిణి



*నేలకొండపల్లి, జూలై 3 ప్రభాతవార్త:*
చెరువుమాధారం గ్రామం నందు రైతు చీర్ల భాస్కరరావు సాగు చేసి పండిస్తున్న డ్రాగన్ ఫ్రూట్ పంటను బుధవారం జిల్లా వ్యవసాయ అధికారిణి ఎం.విజయనిర్మల సందర్శించారు. ఎటువంటి మందులు కొట్టకుండా సేంద్రియ పద్దతులలో రైతు చీర్ల భాస్కరరావు పండిస్తున్న డ్రాగన్ ఫ్రూట్ పంట అధిక దిగుబడులు సాధిస్తుండటంను ఆమె పరిశీలించారు. అలాగే, రైతులు సాగు చేస్తున్న పచ్చిరొట్ట పంటలు అయిన జీలుగు, పెసర పంటలను కూడా ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచందర్, నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి, ఏఇవో శిరీష, రాజారామ్‌పేట పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు ఈవూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి వద్ద నేషనల్ హైవే పైకి ఎగ్జిట్, ఎంట్రీ ఇవ్వాలి



*నేలకొండపల్లి, జూలై 3 ప్రభాతవార్త:*
కోదాడ–ఖమ్మం నేషనల్ హైవే రోడ్డుకు నేలకొండపల్లి పట్టణంకు సమీపం లోని ఆచార్లగూడెం క్రాస్‌రోడ్ వద్ద ఖమ్మం వెళ్ళేందుకు ఎంట్రితో పాటు ఖమ్మం నుంచి వచ్చేటప్పుడు నేలకొండపల్లి పట్టణం లోకి వెళ్ళేందుకు హైవే పై నుండి ఎగ్జిట్ ఇవ్వాలని సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎడ్ల తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆచార్లగూడెం క్రాస్ రోడ్ వద్ద నేషనల్ హైవే రోడ్డుకు ఎంట్రి, ఎగ్జిట్ లేకపోవడం వలన ఆచార్లగూడెం గ్రామస్తులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. ఖమ్మం నుండి హైవే పై నేలకొండపల్లి వెళ్ళేందుకు గోకినేపల్లి వాగు వద్ద సర్వీస్ రోడ్డు ద్వారా మాత్రమే హైవేకి ఎంట్రి ఇచ్చారని, తిరిగి పైనంపల్లి టోల్‌గేట్ వద్ద ఎగ్జిట్ ఇచ్చారని దీని వలన నేలకొండపల్లి వెళ్ళే ప్రయాణికులు అక్కడి నుండి తిరిగి వెనక్కి రావలసి ఉంటుందన్నారు. ఈ పరిస్థితులలో నేలకొండపల్లి నుండి ఖమ్మం వెళ్ళేందుకు, ఖమ్మం నుంచి నేలకొండపల్లి వెళ్ళేందుకు నేలకొండపల్లి సమీపం లోని ఆచార్లగూడెం క్రాస్ రోడ్ వద్ద ఎగ్జిట్, ఎంట్రిలను ఇవ్వాలని ఆయన చెప్పారు. దీని వలన నేలకొండపల్లికి చెందిన ప్రయాణికులకు హైవై ఫై వెళ్ళేందుకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. లేని యెడల నేలకొండపల్లికి చెందిన ప్రయాణికులకు హైవే పై వెళ్ళే అవకాశంను కోల్పోతారని ఆయన చెప్పారు. ఆ విషయమై సంభందిత ఉన్నతాధికారులు స్పదించి నేలకొండపల్లికి చెందిన ప్రయాణికులకు హేవే పై వెళ్ళేందుకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు మందడపు మురళీకృష్ణ, మంకెనపల్లి నర్సింహరావు, బొడ్డు మధు, నున్న మధుసూదన్, పాపినేని బాబు, గడుపూడి వెంకటేశ్వర్లు, గుడవర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## రైతుల సంక్షేమం కోసమే రైతు భరోసా పథకం



*నేలకొండపల్లి, జూలై 3 ప్రభాతవార్త:*
రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకంను అమలు చేయనున్నదని జిల్లా వ్యవసాయ అధికారిణి ఎం.విజయనిర్మల వెల్లడించారు. ఈ పథకం అమలు కోసం రైతులు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆమె చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా పథకం గురించి రైతుల సలహాలు, సూచనలు తీసుకునేందుకు బుధవారం నాచేపల్లి, పైనంపల్లి, రాజారామ్‌పేట, చెన్నారం, మూటాపురం, రాజేశ్వరపురం ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక మహజన సభలు ఆయా సంఘాల అధ్యక్షులు తన్నీరు సత్యనారాయణ, డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, ధీరావత్ బాలాజీ, వందనపు నాగేశ్వరరావు, బాగం హేమంతరావు, తన్నీరు కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ మహసభలలో పలువురు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు, ఇన్‌కంటాక్స్ చెల్లించే వారికి రైతు భరోసా పథకంను వర్తింప చేయవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పది ఎకరాల లోపు భూములు ఉన్న రైతుకు రైతు భరోసా పథకం అమలు చేయాలని కోరారు. ఏనెలు, గుట్టలు, కాలువలు, వెంచర్లకు రైతు భరోసా పథకం అమలు చేయవద్దన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు పథకం మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వం

రైతు భరోసా పథకంను అమలు చేయాలని మరి కొందరు రైతులు కోరారు. ఈ మహజన సభలలో వరంగల్ సిటిసి జూనియర్ ఫ్యాకల్టీ, సీనియర్ ఇన్స్‌పెక్టర్ రవికుమార్, కోఆపరేటివ్ డిప్యూటి అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎన్.ఉషారాణి, సీనియర్ అసిస్టెంట్ ఇందుమతి, కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచందర్, నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి, ఏఇవోలు శశిరేఖ, శిరీష, అరవింద్, ఉదయకిరణ్, వివిద సొసైటీల సిఇవోలు సత్యాల కోటయ్య, జగదీష్, రామకోటయ్య, ఎస్‌వి సత్యనారాయణమూర్తి, నాచేపల్లి, రాజేశ్వరపురం పిఏసిఎస్‌ల ఉపాధ్యక్షులు రేగళ్ళ రవి, అడపాల రవీందర్, నాచేపల్లి ఎంపిటిసి మెంబర్ బాబూరావు, వివిద సొసైటీల డైరక్టర్‌లు, ఏఇవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర వేడుకలు



*నేలకొండపల్లి, జూలై 3 ప్రభాతవార్త:*
రాష్ట్ర డిప్యూటి ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చేపట్టిన 1360 కిలోమీటర్ల పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర పూర్తి అయి నేటికి ఏడాది అవుతున్న సందర్బంగా బుధవారం రాయగూడెం గ్రామం నందు జిల్లా కాంగ్రేస్ ఓబిసి సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు ఆధ్వర్యంలో ఘనంగా పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్బంగా బోయిన వేణు కేక్ కట్‌చేసి అందరికి స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు సూరేపల్లి రవి, మేకల వెంకటనారాయణ, బోయిన చందరరావు, లింగం వేణు, లక్కం విష్ణు, సాయి, బోయిన ఉదయ్‌కిరణ్, బోయిన నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా 20కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యం

**14వేల నర్సరీలో 22కోట్లు మొక్కలు సిద్ధం**

**పచ్చని చెట్లే మనసు మనగుడకు ఆధారం**

**ఆశాఫౌండేషన్ సేవలు మెచ్చుకున్న మంత్రులు**

**వనమహోత్సవం కార్యక్రమంలో మంత్రులు సురేఖ, పొంగులేటి**

**సత్తుపల్లి, జులై 3, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 20కోట్ల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని ఇందుకు రాష్ట్రంలో 14వేల నర్సరీల్లో 22కోట్లు మొక్కలు సిద్ధంగా ఉన్నాయని రాష్ట్ర అటవీశాఖ దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మండలంలోని అటవీశాఖ ఆద్వర్యంలో గొల్లగూడెంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో బుధవారం అటవీ, దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రెవిన్యూసమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రులు మొక్కలు నాటారు. ఇక్కడే అటవీశాఖ ఏర్పాటు చేసిన వివిధ రకాల అటవీ ఉత్పత్తుల స్టాల్స్‌ను, ఫోటో ప్రదర్శనను మంత్రులు తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అక్కడ నుంచి రోడ్డు మార్గంగా సత్తుపల్లి జెవిఆర్ డిగ్రీ కళాశాలకు వచ్చిన మంత్రులు వివిధ రకాల అటవీ మొక్కలను ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో పై ఇద్దరు మంత్రులు మొక్కలు నాటారు. అనంతరం ఈ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వనమహోత్సవంపై మంత్రులు వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అటవీదేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉండాలి, సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కలు పెంచాలని ఆమె అన్నారు. ప్రతి జిల్లాకు ఈ



మొక్కలు పెంచే లక్ష్యం పెట్టడమే కాకుండా ప్రతిశాఖకు మొక్కలునాటే లక్ష్యం నిర్ణయించడం జరిగిందని మంత్రి సురేఖ అన్నారు. గతంలో ఇంటి ముందు మల్లె, జాజి, పూల పందిళ్లు ఉండేవని వాకిట్లో ముగ్గుళ్లు వేసేవారని పండుగ వచ్చిందంటే శోభ వచ్చేదని ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని ఆమె అన్నారు. మన ఇండ్లు ఒక్కటి బాగుంటే సరిపోదని సమాజం గ్రామం బాగుండాలని మంత్రి సురేఖ అన్నారు. అంగన్‌వాడీ ఆశాలు, అటవీశాఖ సిబ్బంది అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక శ్రద్ధచూపి గ్రామ గ్రామాన మొక్కలు నాటాలని అడవుల్లో ఉన్న కోతులు బయటకు రాకుండా అడవి లోపల పొలాలు ఇచ్చే మొక్కలు నాటాలని వీటితో కోతులు బయటకు రాకుండా ఉండటంతో పాటు గిరిజనులకు లబ్ది చేకూరుతుందని మంత్రి సురేఖ అన్నారు. ఈ నియోజకవర్గంలో ఆశా ఫౌండేషన్, స్వచ్ఛందసేవా సంస్థ ప్రజలకు సేవలందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి దయానంద్ దంపతులను మంత్రి కొండా సురేఖ అభినందించారు. మనిషి మనుగడకు పచ్చదనం ఎంతో ముఖ్యమని పూర్వం వందేళ్ళు బ్రతికారని దానికి చెట్లే కారణమని రాష్ట్ర రెవిన్యూ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మొక్క నుండి చెట్టు వరకు మనిషికి ఎంతో అవసరమైనదని పచ్చదనం గొప్పదనం ప్రతి ఒక్కరికి తెలియాలని పచ్చదనంలోకి వెళితే ఒత్తిడికి దూరమై ప్రశాంత చేకూరుతుందని మంత్రి పొంగులేటి అన్నారు. మొక్క నుండి చెట్టు ఎదగాలంటే ఎంతో శ్రమ అవసరమని అది చెట్టు నరకాలంటే ఒక్క క్షణం చాలదని ఆయన అన్నారు. పచ్చని చెట్లు పెంచితే తప్ప మనిషి మనుగడ లేదని ఒక్కో వ్యక్తి ఒక్క మొక్క నాటి సంరక్షించాలని వారు పదిమందికి మొక్కలు నాటాలని సంకల్పం కల్పిస్తే వనమహోత్సవం విజయవంతం అవుతుందని మంత్రి పొంగులేటి అన్నారు. గడిచిన 20 సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఆశా ఫౌండేషన్ పేరుతో చేస్తున్న వివిధ స్వచ్ఛంద కార్యక్రమాలు పట్ల ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దంపతులను ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి అభినందించారు. సింగరేణి ప్రభావిత ప్రాంతం వలన వాతవారణ కాలుష్యం ఈ ప్రాంతం ఎక్కువగా ఉంటుందని గ్లోబల్ వార్మింగ్ పెరిగితే వర్షాలు పడవని పంటలు పండక ఆహార కొరత ఏర్పడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని నాటిన మొక్కను సంరక్షించాలని మొక్కలు పెంచడం పిల్లలకు చిన్నతనం నుండి అలవాటు చేయాలని మొక్కలు పెంచితే పర్యావరణ సమతుల్యత అని ఆమె అన్నారు. గత పదిహేను సంవత్సరాల నుండి మొక్కలు నాటుతున్నామని కోనసీమ పచ్చదనానికి ఎంత ప్రాముఖ్యత ఉందో తెలంగాణ కోనసీమలా అంతే ప్రాముఖ్యత పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, రాష్ట్ర అటవీ పర్యావరణ సైన్స్ టెక్నాలజి ప్రిన్సిపల్ కార్యదర్శి అహ్మద్ నజీన్, రాష్ట్ర విద్యా మౌళిక సంస్థల చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, కొత్తగూడెం సర్కిల్ ముఖ్య అటవీ సంరక్షణ అధికారి డి.బీమా నాయక్ ప్రసంగించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ సిద్దార్ధ విక్రమ్‌సింగ్, ఎఫ్‌డివో మంజుల, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, ఇంచార్జి స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ సన్యాసయ్య, జెడ్పి సిఈవో వినోద్, జిల్లా పంచాయితి అధికారి హరికిషన్, బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు, కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ మహేష్, వైస్ చైర్‌పర్సన్ సృజనారాణి, ప్రకృతికవి జయరాజ్, కల్లూరి ఏసిపి రఘు, సిఐ అధికారులు, అనదికారులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియాలో 94శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

**- వర్షాలవల్ల తగ్గిన కోల్, ఓబీ ఉత్పత్తి లక్ష్యం**

**- ముందస్తుగా ఓసీ క్వారీల్లో పంపులు సిద్ధం**

**- ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 3 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో 94శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైందని, వర్షాలవలన కోల్, ఓబీ ఉత్పత్తి లక్ష్యం తగ్గిందని ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన బుధవారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్‌హాలు నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గడిచిన జూన్ మాసంలో ఏరియా బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 11,16,500 టన్నులకు గాను 10,52,611 టన్నుల బొగ్గు ఉత్పత్తి



సాధించడంతో 94శాతం నమోదైందన్నారు. 13లక్షల క్యూబిక్‌మీటర్ల ఓబీ వెలికితీత లక్ష్యానికి గాను 10.21లక్షల క్యూబిక్ మీటర్లు తీయడంతో 79శాతం నమోదైందన్నారు. వర్షాలు కురుస్తున్నందున ఏరియాలోని అన్ని ఓసీ గనుల్లో వరదనీటిని తోడివేసేందుకు ముందస్తుగా పంపులు సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. పీకేఓసీ-4లో 8, మణుగూరు ఓసీలో 8, పీకేఓసీ-2లో 6 మోటార్లు మొత్తం 22 మోటార్లు రెడీగా ఉన్నాయని అన్నారు. ఏరియాలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రత్యేకంగా స్క్రీనింగ్‌క్యాంపులు ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఏరియాలో 3000మంది ప్రైవేటు కంపెనీల్లో ˇనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఉన్నారని అందరికీ బీపీ, షుగర్ టెస్టలతో పాటు అన్ని ఆరోగ్యపరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రైల్వే అండర్‌బ్రిడ్జీ వద్ద ప్రత్యామ్నాయ మార్గం కోసం కొత్త ప్రతిపాధనలు తయారుచేసి కార్పోరేట్‌కు పంపామని, టెండర్లు పూర్తికాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. కాలనీల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి కూడా త్వరగా టెండర్లు పూర్తిచేసి వర్షాలు తగ్గగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, పీకేఓసీ, మణుగూరు ఓసీల పీవోలు లక్ష్మిపతిగౌడ్, శ్రీనివాసచారి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీవైసీఎంవో మేరీకుమారి, డీజీఎం(ఎఫ్‌అండ్ఏ) అనురాధ, సెక్యూరిటీ ఆఫీసర్ ఎండీ.అబ్దుల్‌షబ్బీరుద్దీన్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్ పాల్గొన్నారు.



## సొంత వ్యవసాయ క్షేత్రంలో కలియ తిరిగిన మంత్రి పొంగులేటి

**కల్లూరు, జులై 03, ప్రభాతవార్త**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం తన స్వగ్రామమైన మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో గల తమ వ్యవసాయ క్షేత్రంలో ఏకంగా లుంగి కట్టి కలియ తిరుగుతూ పంట పొలాలను సమీక్షించారు. ఈ సందర్భంగా తమ పక్క పొలంలో ఉన్న రైతులతో మాట్లాడి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. స్వగ్రామమైన మహిళలతో ముచ్చటించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన ఎలా ఉంది, రైతుల పరిస్థితి ఎలా ఉంది అనే విషయంపై ఫొటోలు తీసుకున్నారు.

## కోటిగోటి తలంబ్రాల వరి విత్తనాలకు పూజలు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో వరి విత్తనాలకు కోరుకొండకు చెందిన శ్రీకృష్ణ చైతన్య సంఘం బృందం పూజలు చేపించారు. 14వ కోటి గోటి తలంబ్రాల మహాయజ్ఞంలో భాగంగా కోరుకొండ నుంచి వరి విత్తనాలను తెచ్చి స్వామి వారిక సన్నిధిలో పూజలు నిర్వహించారు. వరి విత్తనాలను కోరుకొండ తీసుకుని వెళ్ళి పొలంలో విత్తనాలు చల్లి పంటను పండించి శ్రీరామనవమి రోజు జరిగే సీతారాముల కళ్యాణానికి కోటి తలంబ్రాలను సమర్పించనున్నట్లు శ్రీకృష్ణ చైతన్య సంఘం బృందం తెలిపారు.

## భద్రాద్రి రామయ్య సేవలో ఓఎస్‌డీ పరితోష్ పంకజ్

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని కొత్తగూడెం ఓఎస్డీ పరితోష్ పంకజ్ దర్శించుకున్నారు. బుదవారం శ్రీస్వామి వారి దర్శనార్ధం విచ్చేసిన ఈయనకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం దేవస్థానం ఈవో శాలువాతో సన్మానించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

# దేశ సంపదను కారోనపరేట్లకు దోచిపెట్టేందుకు బొగ్గుగనుల వేలం

**- గనుల టెండర్లను అడ్డుకుంటాం**

కొత్తగూడెం, జూలై 3 – ప్రభాతవార్త: ప్రజలకు చెందాల్సిన బొగ్గ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే కేంద్రంలోని మోడీ సర్కార్ బొగ్గ బ్లాక్‌లను వేలం వేసేందుకు సిద్ధమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, సీపీఎం జిల్లా నాయకుడు అన్నవరపు సత్యనారాయన, ఎన్డీ నేత గౌని నాగేశ్వరరావులు అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న బొగ్గ గనుల వేలం నిర్ణయాన్ని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ఆందోళన, పోరాట కార్యక్రమాలపై బుధవారం సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో జరిగిన వామపక్షాల రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. వేలం ప్రక్రియను నిరసిస్తూ వామపక్షాలు, వామపక్ష ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన కలెక్టరేట్ ముట్టడి ఉందని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచర్ల జమలయ్య, లిక్కి బాలరాజు, భూక్యా దస్రు, శ్రీనివాస్, బానోత్ ఊక్లా, నూనావత్ గోవిందు పాల్గొన్నారు.





## బాధ్యతలు స్వీకరించిన ఓఎస్డీ, ఏఎస్పీలు

కొత్తగూడెం క్రైం, జూలై 3 – ప్రభాతవార్త: ఇటీవల జరిగిన ఐపీఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్‌ను బదిలీ చేస్తూ కొత్తగూడెం ఓఎస్డీగా నియమించారు. అయితే భద్రాచలం ఏఎస్పీగా అంకిత్‌కుమార్ సంక్వార్‌ను నియమించారు. దీంతో బుధవారం వారు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజును కలిసి మొక్కను అందజేశారు. తమ జాయినింగ్ రిపోర్టు చేశారు.

## సాయిలు జీవితం నేటితరం నాయకులకు ఆదర్శం: ఎమ్మెల్యే

కొత్తగూడెం, జూలై 3 – ప్రభాతవార్త: ప్రజా నాయకుడిగా, ప్రజా ప్రతినిధిగా ప్రజలకు, కార్మిక వర్గానికి బరిగెల సాయిలు అందించిన సేవలు శాశ్వతమని, ఆయన జీవితం నేటితరం నాయకులకు ఆదర్శమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సీపీఐ, ఏఐటీయూసీ, డీహెచ్‌పీఎస్ మాజీ రాష్ట్ర నాయకుడు బరిగెల సాయిలు 71వ జయంతి సందర్భంగా బుధవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, అడుసుమిల్లి సాయిబాబు, వీసంశెట్టి పూర్ణచం దర్‌రావు, గెద్దాడ నగేష్, రత్నకుమారి, భూక్యా శ్రీనివాస్, బరిగెల సంపూర్ణ, భూపేష్ పాల్గొన్నారు.

## బొగ్గుబావుల ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలి

**నేడు జీఎం కార్యాలయం ఎదుట మహాధర్నా**

రుద్రంపూర్, జూలై 3 – ప్రభాతవార్త: బొగ్గుబావుల ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని సింగరేణి సంస్థకే ఇచ్చే విధంగా చూడాలని ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో గురువారం జీఎం కార్యాలయం ఎదుట మహాధర్నా కార్యక్రమం ఉంటుందని, ఈ ధర్నాను విజయవంతం చేయాలని ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లు, ఏరియాల్లోని నాయకులకు పిలుపునిచ్చారు. అందరూ తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలక రాజయ్య, సత్తార్‌పాషా, శనిగరపు కుమార్, పద్మారావు, ఐమన్, సకినాల సమ్మయ్య, పోచం శ్రీనివాస్, కొప్పుల కుమార్, నాగ మోహన్, వీరభద్రయ్య, గోపాల్, శ్రీమన్నారాయణ, నరసింహారావు, బాబుదీన్, మందా శ్రీనివాస్, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్పీ కార్యాలయంలో పామును పట్టుకున్న సంతోష్



కొత్తగూడెం అర్బన్, జూలై 3 – ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ కార్యాలయంలో బుధవారం పాము కనిపించింది. దీంతో ప్రాణదార ట్రస్టు వ్యవస్థాపకుడు సంతోష్‌కు వెంటనే సమాచారం అందించారు. దీంతో ఆయన అక్కడికి వచ్చి చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్‌రాజుతో పాటు అధికారులకు ఆ పామును చూపించాడు. ఈ సందర్భంగా ఎస్పీ అతన్ని అభినందించారు.

## డ్రైనేజీ నిర్మాణంపై ఎమ్మెల్యేను కలిసిన గ్రామస్తులు

చంద్రుగొండ, జూలై 3 – ప్రభాతవార్త: మండల కేంద్రం చంద్రుగొండలో ప్రధాన సెంటర్ నుంచి ముత్యాలమ్మ ఆలయం వరకు డ్రైనేజీ నిర్మా ణంపై గ్రామస్తులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణను కలిశారు. జూలూరుపాడు రోడ్‌కు ఇరువైపులా ఉండే వ్యాపారస్తులు గృహ యజమానులు కలిసి ఇటీవల తీర్మానం చేసుకున్న లేఖను అందజేశారు. ఇరువైపులా 22 అడుగులు వెడల్పు చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే నిబంధనల ప్రకారం 50 అడుగులు వెడల్పు చేయాల్సి ఉంటుందని, అధికారుల తో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

## కరపత్రం ఆవిష్కరించిన గుమ్మడివెల్లి

కార్పొరేషన్, జూలై 3, ప్రభాతవార్త: నగరంలో స్థానిక అల్లిపురం రోడ్డులోని బొమ్మ స్కూల్ ప్రక్కన గల శివసాయి మందిరంలో గురుపూర్ణిమ ఉత్స వాల సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ అధ్యక్షులు, ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షులు గుమ్మడివెల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా కరపత్రం ఆవిష్కరించారు. ఈ దేవాలయం నందు మన క్లబ్ సభ్యులు కారంశెట్టి నరేందర్, కమిటి మెంబర్‌గా ఉన్నారు. అనంతరం మహాసభ అధ్యక్షులు ఎన్నిక తర్వాత మొట్ట మొదటగా ఈ పుణ్య కార్యక్రమంలో పాల్గొనడం శుభ సూచికంగా భావిస్తున్నానని శ్రీ శిరిడిసాయిబాబా ఆశీస్సులు అందరికి ఉండేలా కోరుకుంటున్నట్లు వారు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

క్రైం ఖమ్మం, జూలై 3,ప్రభాతవార్త: జిల్లా విద్యుత్‌శాఖ పర్యవేక్షక ఏ సురేందర్ ఆదేశాల మేరకు గురువారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు రోటరినగర్ విద్యుత్ ఉపకేంద్రం ఏఈడి అశోక్ తెలిపారు. ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు నిర్దేశించిన ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. 11కెవి డైరీ ఫీడర్ నందు, 11 కెవి మైసమ్మ గుడి ఏరియాలో ఉదయం 11 నుండి రెండు గంటల వరకు సరఫరా నిలిపివేయబడుతుంది. పోలీస్ కాలనీ, రాఘవయ్యనగర్, రాధాకృష్ణ నగర్,మమతరోడ్, వరదయ్యనగర్, ఇందిరానగర్ ఏరియాలో జరిగే అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## నేడు తండాల్లో వైద్యబృందాలు సర్వే

రఘునాథపాలెం, జూలై 3, ప్రభాతవార్త: జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు గురువారం తండాల్లో దీర్ఘకాలిక వ్యాధులకు సమగ్ర బృందాలు సర్వే నిర్వహిస్తున్నట్లు మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారి బాలకృష్ణ తెలిపారు. రఘునాథపాలెం మండలంలోని వివిధ వ్యాదులతో బాధపడుతున్న రోగులను రక్షించడానికి నాలుగు బృందాలు ఏర్పాటు చేశారు. ప్రతి బృందంలో వైద్యుడు సూపర్‌వైజర్ ఆశా కార్యకర్త ఉంటారని పేర్కొన్నారు. ఈనెల 1వ తేదిన రఘునాథపాలెం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష జరిగిన సందర్భంలో మంత్రి తుమ్మల వ్యాదులపై ఆరా తీసిన విషయం తెలిసిందే. ఈ మేరకు గ్రామాల్లో మూత్రపిండ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారి సంఖ్య అధికంగా ఉన్న దృష్ట్యా తక్షణమే సర్వే నిర్వహించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. దీంతో మంత్రి ఆదేశాలతో వైద్య ఆరోగ్యశాఖ బృందం గ్రామాల బాట పట్టింది.ప్రాథమిక కేంద్రం పర్యవేక్షణలో దీర్ఘకాలిక వ్యాదులను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు.

## సర్వీస్‌రోడ్డు పనులు ప్రారంభం



లక్ష్మీదేవిపల్లి, జూలై 3 – ప్రభాతవార్త: ముర్రేడువాగు రెండవ వంతెన నిర్మాణం వల్ల సర్వీస్ రోడ్డు నిర్మించకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి శ్రీనగర్‌కాలనీ మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్ తెలిపారు. దీంతో ఎమ్మెల్యే నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి సర్వీస్ రోడ్డు రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతో బుధవారం సర్వీస్ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.